నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

ఆదివారం అనుబంధం

14.9.2025



# అంతరిక్ష పరిశోధనలో

# నవ శకం

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
14.9.2025

# ఆదివారం అనుబంధం

## చైర్మన్‌తో ముఖాముఖి



నూకారపు సూర్య ప్రకాశరావు
చైర్మన్, సూర్య తెలుగుదినపత్రిక

**కొన్నేళ్లుగా అంతర్జాతీయంగా రాజకీయ, భౌగోళిక ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సంగతి తెలి సిందే. ముఖ్యంగా రష్యా- ఉక్రెయిన్, ఇరాన్ - ఇజ్రా యెల్, ఇండియా - పాకిస్థాన్, అమెరికా- చైనా ఇలా పలు దేశాల మధ్య వైరం కొనసాగుతోంది. పశ్చిమాసియాలో అయితే యుద్ధాలే జరుగుతున్నాయి. ఈ క్రమంఓ పలు దేశాలు తమ ఆర్థికంగా బలపడేందుకు భారీగా బంగారం కొనుగోళ్లు చేస్తున్నట్టు కనిపిస్తోంది. మీరే మంటారు సార్.**

**- నడిమింటి కామేశ్వర శర్మ, హైదరాబాద్**

అవును కామేశ్వర శర్మగారూ... ప్రపంచ వ్యాప్తంగా ద్రవ్యోల్బణం పెరుగుతోంది. ఆర్థిక మాంద్యం భయాలు పెరిగిపోతున్నాయి. ఇక ఇలాంటి సంక్షోభ సమయంలో బంగారం సురక్షిత పెట్టుబడి సాధనంగా మారుతుంది. అంటే ఈ సమయంలో బంగారానికి డిమాండ్ పెరుగుతుంది. ఇన్వెస్టర్లు అటువైపు పెట్టుబడులకు మొగ్గుచూపుతుంటారు. దీంతో రేట్లు కూడా పెరుగుతుంటాయి. ఇదే సమయంలో ఆయా దేశాల కేంద్ర బ్యాంకులు కూడా బంగారాన్ని తమ పోర్ట్‌ఫోలియోల్లో చేర్చుకుంటుంటాయి. భద్రత, ద్రవ్యత కోసం కేంద్ర బ్యాంకులు బంగారాన్ని కొనుగోలు చేస్తాయి. ఆర్థిక స్థిరత్వం సహా ద్రవ్యోల్బణం నుంచి కూడా ఇది రక్షణ కల్పిస్తుంది. ఇంకా అమెరికన్ డాలరుపైన ఆధారపడటాన్ని తగ్గించేందుకు, రాజకీయ భౌగోళిక ఉద్రిక్త పరిస్థితుల్ని ఎదుర్కునేందుకు దోహదం చేస్తుంది. ఇటీవల బంగారం వినియోగంలో అతిపెద్ద దేశాలుగా ఉన్నటువంటి చైనా, భారత్.. భారీగా బంగారాన్ని కొనుగోలు చేస్తూ.. విదేశీ మారక నిల్వల్ని బలోపేతం చేసుకుంటున్నాయి. దీంతో యూఎస్ డాలరుపై ఆధారపడటాన్ని తగ్గించుకుంటున్నాయి. ఇప్పుడు చైనా సెంట్రల్ బ్యాంక్ ఆగస్టులో కూడా బంగారు నిల్వల్ని పెంచుకుంది. దీంతో వరుసగా పదో నెల ఇలా పసిడిని కొనుగోలు చేసిందని డేటా చెబుతోంది. జులై చివరి వరకు చూస్తే 73.96 మిలియన్ ఔన్సుల (ఔన్సు- 31.10 గ్రాములు) పసిడి నిల్వలు కలిగి ఉన్న చైనా.. ఇప్పుడు దానిని 74.02 మిలియన్ ఔన్సులకు పెంచుకుంది. ఇది విలువ పరంగా చూసినట్లయితే ఏకంగా రూ. 22.34 లక్షల కోట్లుగా ఉంటుందని అంచనా. దీర్ఘకాలంలో పసిడి పై వారికి ఉన్న నమ్మకమే బంగారం కొనుగోలు చేసేందుకు ఒత్తిడి చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇలా అంతర్జాతీయంగా ఉద్రిక్త పరిస్థితులకు తోడు.. కేంద్ర బ్యాంకులు బంగారం కొనుగోళ్లకు మొగ్గు చూపితే.. బంగారం ధర ఇంకా పెరుగతూ పోతుంటుంది. ఇప్పటికే ఈ ఏడాదిలో బంగారం ధర ఏకంగా 35 శాతానికిపైగా పెరిగింది. గత వారమే ఇది రికార్డు గరిష్టాల్ని తాకింది. ఇక భారత్లో బంగారం నిల్వలు చూస్తే ఈ ఏడాది జూన్ వరకు ఇది 880 మెట్రిక్ టన్నులకు చేరింది. ఒక మెట్రిక్ టన్ను అంటే 1000 కిలోలు ఈ లెక్కన ఇది మొత్తం 8,80,000 కిలోలు అన్నమాట. ఇది విలువ పరంగా చూస్తే.. రూ.8.80 లక్షల కోట్లుగా ఉంటుంది. అంతకుముందు ఏడాది ఇదే సమయం లో 840 మెట్రిక్ టన్నులుగా ఉండేది. అంటే ఏడాదిలో 40 మెట్రిక్ టన్నులు అంటే 40 వేల కిలోలు కొనుగోలు చేసింది.అత్యధిక బంగారం నిల్వలు ఉన్న దేశాల్లో అమెరికా (8133 మెట్రిక్ టన్నులు) తొలి స్థానంలో ఉంది. జర్మనీ (3350 మెట్రిక్ టన్నులు), ఇటలీ (2452 మెట్రిక్ టన్నులు), ఫ్రాన్స్ (2437 మెట్రిక్ టన్నులు), రష్యా (2330 మెట్రిక్ టన్నులు) వరుసగా ఉన్నాయి. చైనా మొత్తంగా 2299 మెట్రిక్ టన్నులతో (22 లక్షల కిలోలకుపైగా) ఆరో స్థానంలో ఉండగా.. ఆ తర్వాత స్విట్జర్లాండ్ (1040 మెట్రిక్ టన్నులు), తర్వాత భారత్ (880 మెట్రిక్ టన్నులు) ఉన్నాయి. జపాన్, టర్కీ 9, 10వ స్థానాల్లో ఉన్నాయి.

**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పరిశ్రమలకు ఊతమిచ్చేందుకు ప్రతి నియోజకవర్గంలో ఒక ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయాలని యోచిస్తోంది. ఈ క్రమంలో మా విజయనగరం జిల్లాలో నియోజకవర్గాల వారీగా పార్క్ల ఏర్పాటుకు స్థలాల ఎంపిక జరుగుతోం దనిపిస్తోంది. ఇందుకు సంబంధించిన వివరాలు కొంత వివరించగలరా? సార్**

**- మండపాక భగీరథ రావు, విజయనగరం**

మీరన్నది వాస్తవమే భగీరదరావు గారూ... ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరిశ్రమలకు ప్రాధాన్యం ఇస్తోంది.. ఈ మేరకు నియోజకవర్గానికి ఒక ఇండస్ట్రియల్ పార్క్ ప్లాన్ చేస్తోంది. ఈ మేరకు ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కు కోసం స్థలాలను ఎంపిక చేసే పనిలో ఉంది. పరిశ్రమల ఏర్పాటు కోసం పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తోంది. విజయనగరం జిల్లాల్లో నియోజకవర్గాల వారీగా ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేస్తోంది. ఈ పారిశ్రామిక పార్క రాకతో భూములకు విలువ పెరుగుతందని.. ధరలు పెరుగుతాయని భావిస్తున్నారు. ఆయా ఇండస్ట్రియల్ పార్కకు కంపెనీలు కూడా క్యూ కడుతున్నాయి. చీపురుపల్లి నియోజకవర్గంలో ఇండస్ట్రియల్ పార్క్ కోసం కుమరాం సమీపంలో ప్లాన్ చేశారు. కాకపోతే అక్కడ కేటాయించిన పదెకరాలు అనువుగా లేదని భావించారు.. అందుకే ప్రత్యామ్నాయ స్థలం చూసే పనిలో ఉన్నారు. అంతేకాదు విజయనగరం మండలం కొండకరకంలో కూడా 12 ఎకరాలు గుర్తించగా.. మరో చోట స్థలమివ్వాలని అధికారులు కోరారు. రాజాం నియోజకవర్గంలోని సంకిలి దగ్గర 20 ఎకరాల భూమిలో కొన్ని డీకేటీ భూములు ఉన్నాయి. దీనికి ప్రత్యామ్నాయ స్థలం చూసే పనిలో ఉన్నారు. నెల్లిమర్లలోని పారిశ్రామికవాడలో రూ.7.73 కోట్లతో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ (%ఖీఖీజ%) నిర్మిస్తారు. ఈ భవనంలో 29 గదులు ఉంటాయి. వాటిని ఔత్సాహికులకు అద్దెకు ఇస్తారు. దీనివల్ల నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు వస్తాయంటున్నారు.రామభద్రపురం మండలం కొట్టక్కిలో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటుకు రైతులు అడ్డు చెప్పారు. 100 ఎకరాల్లో ఈ పార్కును మూడు దశల్లో అభివృద్ధి చేయాలని అనుకున్నారు. మొదటి దశలో 25 ఎకరాల్లో పనులు చేపట్టడానికి కాంట్రాక్టర్లతో ఒప్పందం చేసుకున్నారు. దీనికి రూ.3.44 కోట్లు ఖర్చు అవుతుంది. అయితే ఆ భూములు తమవని రైతులు పనులను ఆపేశారు. పతంజలి సంస్థ ఈ ఎంఎస్ఎంఈ పార్కుపై ఆసక్తి చూపిస్తోంది. గతంలో పతంజలి సంస్థకు కేటాయించిన భూములను తిరిగి పరిశీలిస్తున్నారు. 2017లో పతంజలి సంస్థ ఆయుర్వేద మందుల పరిశ్రమ ఏర్పాటుకు 172.84 ఎకరాల భూమిని అప్పటి ప్రభుత్వం కేటాయించింది. అయితే గత ప్రభుత్వం వచ్చాక పతంజలి వెనక్కి తగ్గింది. ఇప్పుడు మళ్ళీ ఆ భూముల్లో పరిశ్రమలు ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. ఎస్.కోట నియోజకవర్గంలోని దట్టి వద్ద జీఎంఆర్ సంస్థకు 200 ఎకరాల భూమి ఉంది. అక్కడ ప్రైవేటు రంగంలో కొత్తవలస ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ పేరుతో పారిశ్రామిక పార్కు ఏర్పాటు చేయాలని యోచిస్తున్నారు. ఎస్.కోట నియోజకవర్గంలో %మీవీజు% పార్కుల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. కొత్తవలస మండలం బలిఘట్టంలో 57.09 ఎకరాలను, బొండపల్లి మండలం కొండకిండాంలో 57.49 ఎకరాలను పార్కు కోసం కేటాయించారు. మొదటి దశలో మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు విడుదల చేశారు. రహదారులు, కాలువలు, విద్యుత్ సరఫరా వంటి పనులు చేపట్టనున్నారు.

## లెజెండ్

# లలితసంగీత మహామహోపాధ్యాయ" మహాభాష్యం చిత్తరంజన్



**శ్రీనివాస్ జొన్నల గడ్డ**

తెలుగునాట లలితసంగీతకారులలో మేరునగసమానులు డా. మహాభాష్యం చిత్తరంజన్ ప్రస్థానం ఒక సజీవచరిత్ర. సమకాలీనులని అబ్బురపరిచే ఒక అద్భుతం. భావితరాలని ముందుకు నడిపించే ఒక స్ఫూర్తిపథం. ఒక జీవితకాలంలో ఎంత అపారమైన కృషిని చేయగలమో, తద్వారా ఎన్ని సత్ఫలితాలు సాధ్యమో సోదాహరణంగా నిరూపించే ఒక సిద్ధాంత గ్రంథం! చిత్తరంజన్ గారు మహర్షిసమానులైన శ్రీ మహాభాష్యం రంగాచార్యులు, విదుషీమణి శ్రీమతి పేరిందేవి దంపతుల నోముఫలమై ఆగస్టు 25, 1938న, వారి ప్రథమ సంతా నంగా ఉదయించారు. వీణ, వయొలిన్, హార్మోనియంలలో నేర్పు గలిగిన తల్లిగారి పాటలను విని, తిరిగి పాడుతూ, సంగీతప్రపంచంలోకి అడుగులు వేశారు. ఎనిమిది సంవత్సరాల అతి పిన్న వయసులోనే దక్కన్ రేడియోలో గాయకులుగా రంగ్రప్రవేశం చేశారు. శ్రీ పుచ్చా సుబ్బారావు, పద్మవిభూషణ్ డా. మంగళంపల్లి బాలమురళీకృష్ణ గార్ల కు ప్రియశిష్యులై, వారి వద్ద శాస్త్రీయసంగీతపు లోతులని మథించారు.

పలు చలనచిత్రాలలో గానం చేసిన వీరు, "మన మహాత్ముడు", "శ్రీ యాదగిరి లక్ష్మీ నరసిం హస్వామి మహాత్మ్యము" చలనచిత్రాలకూ, "రెండు పువ్వులు" వంటి డాక్యుమెం టరీలకూ సంగీతదర్శకత్వాన్ని నెరపి, తమ ప్రతిభను ప్రకటించారు. 1971 నుండీ 1997 వరకూ ఆకాశవాణిలో ఉద్యోగవిధులను నిర్వర్తిస్తూ, 1972 నుండీ %ూ% గ్రేడ్ గాయకులుగా, 1998 నుండీ టాప్ గ్రేడ్ సంగీతదర్శకులుగా వీరు అందించిన సేవలు అత్యున్నతం. చిత్తరంజన్ గారు రూపొందించి, నిర్వహించిన "ఈ పాట నేర్చు కుందాం", "కలసి పాడుదాం" వంటి కార్యక్రమాలు ఎందరో యువగాయనీ గాయకులకు దిశానిర్దేశనం చేశాయిబీ "చిత్తరంజన్ మాస్టర్ గారు" అనే పేరుని స్థిరపరిచాయి.

**లలితగాంధర్వకళానిధి :**

సప్తస్వరలోకంలో సప్తతిని పూర్తి చేసుకున్న మాస్టర్ గారు, లలితసంగీత లోకంలో అజరామరమైన సంపదని సృజిం చారు. 15 వేల పైచిలుకు లలితగీతాలకి, గేయాలకి, సంగీతరూపకాలకి, పద్యాలకి, జానపదగీతాలకి, స్తుతులకి, స్తోత్రాలకి, శ్లోకాలకి, మరెన్నిటికో బాణీలని సమకూర్చిన నిరంతర సంగీతస్రవంతి వీరు. 8 వేల పాటలకి స్వయంగా తమ గళాన్ని అందించిన సుమధుర గాయకులు.

ఇక శ్రీ పాలగుమ్మి విశ్వనాథం గారితో చిత్తరంజన్ గారి సహచర్యం లలితసం గీతపు చరిత్రలో ఒక స్వర్ణయుగం అని చెప్పవచ్చు. వారిరువురి కల యికలో వేలకొద్దీ సులలితగీతాలు ప్రాణం పోసుకున్నాయి. 1984లో శ్రీ కృష్ణానందమఠం వారి ఆధ్వర్యంలో మాస్టర్ గారు ఒక అపూర్వమైన ప్రయోగాన్ని చేశారు. భగవద్గీతలోని మొత్తం 701 శ్లోకాలకూ, గీతామహాత్మ్యంలోని 28 శ్లోకాలకూ విశిష్టమైన 174 కర్నాటక, హిందుస్తానీ రాగాల ఆధారంగా సంగీతాన్ని సమకూర్చారు.

భారతదేశంలోనే తొలిసారిగా "లలితసంగీత సౌరభం" పుస్తకం ద్వారా లలితసంగీతపు సిద్ధాంతాన్ని ప్రతిపాదించి, దానికి లక్షణగీతాలని రచించిన సంగీతజ్ఞులు చిత్తరంజన్ గారు! పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం కొరకు లలితసంగీ తానికి రెండు సంవత్సరాల డిప్లొమా కోర్సు రూపకల్పన చేసి, దానికి పాఠ్యపుస్తకాలని ఏర్పరచిన స్రష్ట. లలితసంగీతంయొక్క ఆవిర్భావం, దాని చారిత్రక వికాసం, ప్రఖ్యాతులని సోదాహరణంగా విశ్లేషిస్తూ, స్వరసహి తంగా వీరు రచించిన వ్యాససంపుటి "లలితసంగీతం 80 సంగీత సారస్వ త మలయమారుతాలు" ఒక అసమాన ప్రామాణిక గ్రంథం!

**స్వరజ్ఞానసుధార్ణవ :**


చిత్తరంజన్ గారిని అనేక పురస్కారాలూ, బిరుదు లూ తాముగా వరించి వచ్చాయి. 1962లో ఋషికేష్ డివైన్ లైఫ్ సొసైటీ వారిచే 'గానరత్న' బిరుదు, 1982లో భాషాకుటీరం వారి 'వాయుగాన విలోల' బిరుదు, 1988లో డా. నూకల చినసత్యనారాయణ గారిచే 'లలిత గాంధర్వ కళానిధి' బిరుదు, 1994లో అప్పటి విద్యాశాఖామాత్యులు పీ.వీ.రంగారావు చేతుల మీదుగా 'లలిత సంగీత చక్రవర్తి' బిరుదు, శ్రుతి లయ వారిచే 'లలితసంగీత సమ్రాట్' బిరుదు, 2004లో శ్రీ జ్ఞానసరస్వతి అకాడెమీ వారి 'The Legend of Light Music' అవార్డు, 2005లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం వారిచే 'లలితసంగీత భాష్యకార' బిరుదు, 2008లో ప్రముఖ నేపథ్యగా యని డా. పీ. సుశీల చే 'స్వరజ్ఞాన సుధార్ణవ' బిరుదు, 2009లో రసమయి వారి సాలూరు రాజేశ్వరరావు స్మారక పురస్కారం. 2010లో బాంబే తెలుగు సమాఖ్య వారి అవార్డు, 2011లో ఢిల్లీ తెలుగు అకాడెమీ వారి ఉగాది పురస్కారం, 2014లో విజయవాడ స్వరఝరి వారిచే 'లలిత సంగీత సర్వజ్ఞ' బిరుదు. 2019లో వంశీ ఇంటర్నేషనల్ వారి ఘంటసాల పురస్కారం -ఇలా ఎన్నో!

2008లో నా శ్రీమతి కర్ణిక లలితసంగీతాన్ని నేర్చుకోవటానికి చిత్తరంజన్ గారి వద్ద చేరింది. చిన్నప్పటి నుండీ రేడియోలో వారి గళాన్ని అనేక పర్యాయాలు విని వున్నప్పటికీ, వారిని కలవటం అప్పుడే, లలితసంగీతపు పూర్వరంగం, ఆవిర్భావం, వికాసం, మొ. వాటిని క్లాసుకి కొంత చొప్పున వివరించి చెప్పారు. అంత సాధికారికంగా వాటినిగురించి తెలుసుకునే అరుదైన అవకాశం ఆ విధంగా లభించింది. తరువాత కొన్ని సంవత్సరాలకి దాదాపు ఎనిమిది యేళ్ళ వయసులో మా అబ్బాయి శ్రీకర్ ని మాస్టర్ గారి వద్ద శిక్షణకి చేర్చాము. "ఎల్లలెఱుగని వాళ్ళము కల్లలెఱుగని వాళ్ళము", మొ. పిల్లల పాటలు, "కొమ్మలలో కోయిలనై కూయనా", "మధురవీచికలు మెదిలే మనసులో", మొ. ప్రకృతిపరమైన పాటలు, "కైలాసవాస శివశంభో", మొ.భక్తిగీతాలు, "నీలో దీపం వెలిగించు", మొ. ప్రబోధాత్మక గీతాలు- ఆ క్లాసులు అన్నీ గొప్ప అనుభవాలు.

(మిగతా వచ్చేవారం)

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
14.9.2025

పాఠకుల లేఖలు




## ముఖచిత్ర కథనం

తెలుగు రాష్ట్రాలలో మహిళలకు ఉచిత బస్ పథకం పై విపులమైన వ్యాసం ప్రచురించినందుకు ధన్యవాదాలు, రచయితకు, ప్రచురణ కర్తలకు కృతజ్ఞతలు అనేక అంశాలను, మాకు తెలియని వాటిని విపులంగా, వివరంగా వివరిస్తూ ంయాజమాన్యానికి ధన్యవాదాలు. సందర్భానుసారంగా మీ కథనాలు బాగున్నాయి. ఇదే పంథా కొనసాగించండి.

**– ఎలకల రవికుమార్, విశాఖపట్నం**
**– లింగమనేని రాజేష్, అనపర్తి**
**–వాడపల్లి గణేష్ కుమార్ హైదరాబాద్**

## సినిమా రివ్యూలు

వారం వారం విడుదలవుతున్న సినిమాలపై మీ విశ్లేషణ బాగుంది. ధన్యవాదాలు. ఓటిటి సినిమాలపై కూడా విశ్లేషణ చేయటం హర్షణీయం.

**–కస్తూరి శివరావు, విజయవాడ**
**–చినవీరభద్రుడు కణపాక, హైదరాబాద్**


## బుడత బాగున్నాడు

చిన్నారి ప్రపంచంలా ప్రచురిత మవుతున్న బుడత పేజీలో చిన్నారులకు వుపయుక్తంగా రచయితలు రాస్తున్న కథలు బాగున్నాయి. అలాగే పజిల్స్ విజ్ఞాన వంతంగా ఉన్నాయి. తెలుగువారి శతకాలు, పద్యాలు అప్పుడప్పుడు మిస్ అవుతున్నాం. తప్పక ప్రచురించండి

**–కోరుట్ల రమాదేవి, తెనాలి**
**–మక్కామల పద్మావతి, హైదరాబాద్**

నవకవిత్వం

## లోకానికి పచ్చని పలుకు



ఉదయసూర్య కాంతిలో కొత్త
ఊహలు
మెరుస్తాయి
అస్తమయ నిశ్శబ్దంలో మనసు
ప్రశాంతమవుతుంది.
వాన చినుకులు పడితే స్వరాల్లా
వినిపిస్తాయి
మట్టివాసన వస్తే జ్ఞాపకాలు
మెల్లగా మెలికలు తిరుగుతాయి.
గాలి తాకిన క్షణంలో అంతరంగం
కదులుతుంది
ఆకాశపు విస్తారంలో కలల జాడలు విరుస్తాయి.
పూల పరిమళంలో ఆనందపు రేఖలు
తొణకుతాయి
ఆకులు రాలిన చెట్లలో విడిపోవు గుర్తులు
పలుకుతాయి.
పక్షుల గానంలో హృదయం నూతనంగా
మేల్కొంటుంది
తుఫాను గర్జనలో నిశ్శబ్దం తీరని వేదన
చెబుతుంది.
పర్వత స్థైర్యం ధైర్యానికి దారిగా నిలుస్తుంది
సముద్ర లోతు అంతరంగపు రహస్యాలు
గుర్తు చేస్తుంది.
గ్రామ ప్రజల నోట పొలాల్లో పాటలు
పుడతాయి
నగర వీధిలో ఒక గులాబీ ఆశగా
వికసిస్తుంది.
ప్రకృతి కేవలం అందం కాదు – మనసు
ప్రతిబింబంఆ ప్రతిబింబమే సాహిత్యానికి
నిజమైన శ్వాస.

**డా. చిటికెన కిరణ్ కుమార్, 9490841284.**

## అక్షరాలు... మీరు...



అనిపిస్తుంది...
అక్షరాలు మీ చుట్టూ పరివేక్షితమై వుంటాయి...
మీ పాళీ నుండి జాలువారాలని
తపన కలిగి వుంటాయి...
మీరు చెప్పినట్టు వింటుంటాయి
మీ ఆదేశానుసారమే వరుసగట్టి నిలుచుంటాయి
మీవద్దే క్రమశిక్షణై వుంటాయి...
తప్పో ఒప్పో కానీ, ఇంకా అనిపిస్తుంది...
లేవగానే అక్షరాలు
మీ ముఖారవిందాన్ని దర్శించాలంటాయి !
మీతో పాఠాలూ చెప్పించుకుంటాయి !!
నిజంగా ఎప్పుడూ
అక్షరాలు మీ నీడై కదులుతుంటాయి
ఒక్కొక్కప్పుడు
మీ కీర్తి కిరీటాన మణులై మెరుస్తుంటాయి...
ఏదేమైనా...
అక్షరాలు మీ వెంటుంటాయి
అక్షరాల వెంట మీరుంటారు
ఆ వెంట మేమొస్తుంటాము
కవిత్వమై మీరు ముందుకు సాగుతూనే ఉంటారు
ఆ వెనుక వాక్యాల ఏరుకుంటూ
మేమూ వస్తూనే ఉంటాము
మన అక్షరబంధం కొనసాగుతూనే వుంటుంది

**– అశోక్ గుంటుక**
**9908144099**

# పిచ్చి భ్రమల్లో బతకటం ఆపేద్దాం



ఎవ్వరు లేకపోయినా ఈ లోకం ఏమీ ఆగిపోదు పిచ్చి భ్రమల్లో బతకటం ఆపేద్దాం ఒక సిస్టమ్, ఆర్గనైజేషన్, రిలేషన్షిప్ ఇలా దేనిలో ఉన్నవారినైనా ఇంకొకరితో రీప్లేస్ చేయొచ్చు.

'నేను లేకపోతే ఈ కంపెనీ.. ఆఫీస్.. ఈ సంస్థ, ఈ ఇల్లు.. ఈ రాష్ట్రం.. ఈ దేశం.. ఏమైపోతుందో' అని చాలామంది అనుకుంటూ ఉంటారు!ఏం కాదు! అన్నీ మామూలుగానే నడుస్తూ ఉంటాయి. ఇంకా బాగా నడవ వచ్చు కూడా ! కొత్తవారు కొత్త ఆలోచనతో రావచ్చు! మనలో ఉన్న ప్రత్యేక లక్షణం వల్ల జీవితంలో ఈ స్థాయిలో ఉండవచ్చు.

మనకున్న అనుభవం, మనం ఆలోచించే విధానం, మన ఎనర్జీ – ఇలా ఎన్నో మంచి లక్షణాలు మన లో ఉండవచ్చు.ఆ విషయంలో మన స్థానాన్నితాత్కాలికంగా ఎవరూ భర్తీ చేయలేకపోవచ్చు ! అంత మాత్రాన ఏమీ ఆగిపోదు! అయినా, మన టైమ్ బాగుండకపోయినా, దగ్గర పడినా అందరూ ఠక్కున పక్కన పెడతారు! అప్పటిదాకా మన పక్కన ఉన్న వాళ్లే, పక్క దారి పడతారు! ఎన్నో ఏళ్లు పనిచేసిన కంపెనీలో, సంస్థలో మన రిటర్మెంట్ రోజున బాగా భావోద్వేగానికి గురయి మాట్లాడుతూ ఉంటామ్! అప్పటివరకూ సాధించిన వాటి గురించి గొప్పలు (గప్పాలు) చెబుతూ ఉంటాం! కానీ, ఇటు మన స్పీచ్ నడుస్తుంటే, మన యాక్సిస్ కార్డును, ఐడి కార్డును, ఇంకొకడు అప్పటికే డి–యాక్టివేట్ చేసేసి ఉంటాడు.మరొకడు మన అఫీషియల్ మెయిల్ ఐడీ పాస్వర్డ్ మార్చేస్తాడు. బ్యాంకు అకౌంట్ ఆథరైజ్డ్ సిగ్నేచర్ మార్చేసి బ్యాంకు కి అప్పటికే లెటర్పంపించేసి ఉంటారు! మన టేబుల్ మీద మనం పెట్టుకున్న దేవుడి ఫోటో తీసేసి వాళ్ళది పెట్టేసుకుంటారు! ఇవన్నీ సహజం! మనకు కాఫీ ఇచ్చే బాయో, బంట్రోతో అప్పటికే మన డెస్క్ ఖాళీ చేసి, అన్నీ మన కారులో పెట్టేసుంటాడు. మన తరువాత మన పోస్టులోకి వచ్చే వ్యక్తి, మన నేమ్ ప్లేట్ తీసేసి మన బ్యాగ్లో వేసేసి– "సార్ మీ నేమ్ ప్లేట్ తీయించి మీకు ఇస్తున్నాము సార్ ! గుర్తు గా వుంచుకోండి"అంటూ, అప్పటికే రెడీ అయిన తన నేమ్ ప్లేట్ ఫిక్స్ చేయించే ప్రయత్నంలో వుంటాడు!మన సహచర ఉద్యోగులు మనల్ని ఎంతో మిస్ అవుతున్నామని తెచ్చిపెట్టుకున్న కన్నీళ్లతో చప్పట్లు కొడుతూ ఉంటారు.

అ దే సమయంలో మన తర్వాత ఆ కుర్చీలో కూర్చొనేవాడు మన పక్కనే బాధగా నిలబడి, మన స్పీచ్ అయి–ుపోగానే, ఆ సీట్లో కూర్చుం దామని చూస్తుంటాడు. వీడ్కోలు పార్టీ అయిపోగానే అందరూ మనల్ని మర్చిపోతారు. అంతెందుకు, వీడ్కోలు మీటింగ్ మధ్యలోనే కొంత మంది శాలువా కప్పి చల్లగా జారుకుంటారు, అప్పటిదాకా ఉండవలసి వచ్చినందుకు బాధ పడుతూ! ఆ తర్వాత జీవితం అంతా ఇంట్లోనే!ఆఫీస్ నుంచి ఎవరూ ఫోన్ చేసి మన సలహాలు, సూచనలు అడగరు!వాటి కోసం ఎదురు చూడొద్దు. ఎవడూ రాడు. ఏదైనా సలహా కావాలంటే చాట్–జీపీటీని అడుగుతారు . ప్రపంచం ఎంతో వేగంతో పరుగెడుతోంది.కళ్లు మూసి తెరిస్తే అన్నీ మారిపోతాయి. పెద్ద పోస్టులో రిటైర్ అయిన వ్యక్తుల %ూాా% లు కూడా, ఆ సదరు రిటైర్ అయిన వ్యక్తి రిటైర్మెంట్ అయిన మరునాడు ఫోన్ చేసి ఏదైనా పాత విషయం అడగబోతే, ఆ సదరు "నిన్నటి సారు " చెప్పే లోపే, "సార్! పెద్ద సార్, కొత్త సార్ పిలుస్తున్నారు %అఅ–ావతీఎశీఎ% లో! మళ్లీ పది నిమిషాలు ఆగి ఖాళీ అయ్యాక ఫోన్ చేస్తాను " అని , ఇటు రెస్పాండ్ అయ్యేలోపే ఫోన్ కట్ చేస్తాడు! అది ఉద్యోగధర్మం! మనం తప్పు పట్టకూడదు! నిన్నటితో అతనిది ముగిసింది! ఈరోజు నుండి"పెద్దసార్" మారాడు! ఇది కొంతవరకు జీర్ణించుకోవచ్చు!

అదే పాత ప్రభుత్వంలో పదవి వెలగబెట్టిన ఏ ప్రజా నాయకుడో, ఏ సంస్థ కార్య నిర్వాహక సభ్యుడో అయితే ఈ అవకాశం కూడా లేదు! ప్రభుత్వం మారినా వెంటనే, మూటా ముల్లె సర్దుకోవాలి! పాత రికార్డ్స్ మనకు ఇబ్బంది కలిగించే డాక్యుమెంట్స్ ముందే సర్దుకోవాలి!

మనం అందరం మర్చిపోకూడని విషయం ఏంటో తెలుసా? మన టైం అయిపోయింది! మనం మంచి పొజిషన్.. సక్సెస్లో ఉన్నప్పుడే అందరికీ గుర్తుంటాం.తర్వాత అందరూ మర్చిపోతారు. 'నేనే లేకపోతే' అని ప్రతి అత్తగారు అనుకుంటుంది. కానీ, కొత్త కోడలు వస్తుంది. ఆమెకంటే ఇల్లు బాగా చూసుకుంటుంది! ఇది 95% నిజం కూడా! కాబట్టి మనం తెలుసుకోవాల్సింది ఏమిటంటే "ఒకరి స్థానాన్ని మరొకరితో భర్తీ చేయడం అనేది అవమానించడం కాదు. మనం చేయాల్సిన పనులు అక్కడ పూర్తయ్యాయని అర్థం. మిగిలిన జీవితం హాయిగా బతకాలి! ద్వేషాలు, వైషమ్యాలు విడవాలి!

కొత్త నైపుణ్యాలు నేర్చుకోవాలి . కొత్త సవాళ్లను ఎదుర్కోవాలి . పాత అలవాట్లని కొంతవరకు మార్చుకోవాలి! సర్దుకు పోటం నేర్చుకోవాలి! మనల్ని మనమే గౌరవించుకోవాలి! తప్పదు మరి!ఇంకా ఆఫీస్, పోస్ట్ నెత్తి మీద పెట్టుకుని మోయరాదు. పిల్లా, పాపలతో సరదాగా గడపటం నేర్చుకోవాలి! పవర్.. మనీ.. సక్సెస్.. జీవితాంతం ఉండవు. అవి వున్నప్పుడే, అవి లేనప్పుడు ఎలా బతకాలి నేర్చుకోవాలి.'నేనే లేకపోతే..' అనే ఆలోచన వస్తే, ఒక్కటే గుర్తు పెట్టుకోండి. "నేనే" లేకపోతే ఈ ప్రపంచం ఇంకా ప్రశాంతంగా ఉంటుందిఏదీ ఆగదు, పాత నీరు పోతూనే ఉంటుంది,కొత్త నీరు భర్తీ చేస్తూనే ఉంటుంది.ఎవరైనా వచ్చి మనల్ని పొగిడి "సార్! మీరు లేకపోతే " అంటే, మనం వెంటనే అర్థం చేసుకోవాలి, వాడు మనల్ని మోసం చేస్తున్నాడని, వాడిని కూడా మోసం చేసుకుంటున్నాడని!

ఇంత వయసు వచ్చి రిటైర్ అయ్యాక, ఈ మాత్రం maturity రాకపోతే, మనం ఇన్నాళ్లు బతికింది వృథా అన్న మాట! కొన్ని విషయాల్లో, కొంత సమయం తర్వాత, వదిలేయడంలో ఉన్నఆనందరట్టుకొని వేళ్ళాడటంలో వుండదు!మనం పట్టు వదలకపోతే, వాళ్లే వదిలిస్తారు! ఈ విషయంలో, నేటి తరంలో, మన పిల్లలే మన మాట వినరు!

"మీ టైం అయిపోయింది, మీకేమి తెలియదు! మీరు ఊరుకోండి, అన్నిట్లోనూ వేళ్లు పెట్టకండి! మాకు తెలుసు, మేము చూసుకుంటాము! మేమూ పెద్ద వాళ్ళమయ్యాముగా " అంటారు! వాళ్ళు 'మేమూ పెద్దవాళ్లమయ్యాముగా'అనగానే, మనం మన పెద్దరికాన్ని పక్కన పెట్టి, పద్ధతిగా, పెద్దరికాన్ని కాపాడుకుంటూ పక్కకు తప్పుకోవాలి! లేదంటే మనల్ని మనమే చిన్నబుచ్చుకోవాల్సి వస్తుంది!ఇది ఉద్యోగంలో నైనా, వ్యాపారంలో నైనా, వేరే దేనిలోనైనా, ఇంట్లో నైనా తెలుసుకొని మసలటం విజ్ఞుల లక్షణం! లేకపోతే అభాసుపాలవటం తథ్యం! ఇది మనకు చరిత్ర చెబుతున్న సత్యం!

**గోపాలుని లక్ష్మి నారాయణ**
**మానసిక నిపుణులు – 9948205204**

సూర్య



14.9.2025

# బుడత



## బాలల కథ

## సూర్యచంద్రుల హితబోధ



ఒకరోజు భూమి తనలో తాను ఏదో అనుకుంటూ బాధ పడుతూ వుంది అది చంద్రుడు గ్రహించాడు " ఓ భూమి! ఏదో నీకు నీవే మాట్లాడుకుంటున్నావు చెబితే నేను కూడా వింటాను " అన్నాడు చంద్రుడు " అబ్బే ఏమీ లేదు " అంది భూమి " లేదు లేదు ఏదో దాస్తున్నావు " అన్నాడు చంద్రుడు " రోజు రోజుకూ భారం ఎక్కువైపోతోంది మోయలేకపోతున్నాను జంతువులు పశుపక్ష్యాదులు సముద్రాలు కొండలు వృక్ష సమూహాల నుంచి బాధ లేదు ఈ మానవుడు వున్నాడే కొత్త కొత్త ఆలోచనలతో బరువు పెంచేస్తున్నాడు " అని అంగలార్చింది భూమి.

" అయ్యో పాపం! ఒకసారి హెచ్చరించకపోయావా " అన్నాడు చంద్రుడు " చాలాసార్లు హెచ్చరించాను నష్టపోతారు భయపడతారు మళ్ళీ మొదటికే వస్తారు నావల్ల కావడం లేదు " అంది భూమి " నిన్నే కాదు నన్ను కూడా వదలడం లేదు నా ఉపరితలం పైన ఊపిరి ఆడకపోయినా కృత్రిమ శ్వాసతో నాతో భేటీ అవుతున్నారు వారిని మెచ్చుకోవాలో తిట్టుకోవాలో అర్థం కావడం లేదు " అన్నాడు చంద్రుడు, భూమి నవ్వింది " ఎందుకు నవ్వుతున్నావు " అన్నాడు చంద్రుడు " నీపైన కూడా ఆవాసం ఏర్పరుచుకోవాలని చూస్తున్నారు నిన్ను కూడా వదలడం లేదు " అంది భూమి

అంతలోనే పైనున్న సూర్యుడు గట్టిగా నవ్వాడు " మా బాధలు మీకు నవ్వులాటగా వున్నాయి కదా " అన్నాడు చంద్రుడు " అబ్బే అలా కాదు నేను మండుతుంటానని తెలిసి కూడా రావాలని ప్రయత్నం చేసారు తెలుసా " అన్నాడు సూర్యుడు ఆశ్చర్యంతో నోటి పైన చేయి వేసుకున్నారు " హతవిధీ " అన్నాడు చంద్రుడు " నేను ఒక నిర్ణయానికి వచ్చాను " అంది భూమి " ఏంటది " అడిగాడు సూర్యుడు " మానవుని కార్యకలాపాలు వికృతంగా తయారైపోయాయి నేను కంపించిపోయి వారిని అంతం చేయాలనుకున్నాను " కోపంగా అంది భూమి.

" నువ్వు పొరబడుతున్నావు వాళ్ళు నీ పైనే జన్మించారు నీలోనే గతిస్తున్నారు నీ బిడ్డలను నువ్వే చంపుకుంటావా సృష్టి ధర్మం అనిపించుకోదు బాగా ఆలోచించు " అన్నాడు సూర్యుడు " భూమాతగా నిన్ను కొలుస్తున్నారు తల్లికి బిడ్డ ఎప్పుడూ బరువు కాకూడదు " అన్నాడు చంద్రుడు. ఐనా కూడా భూమి కోపం చల్లారలేదు ఒక్కసారి ఒక వైపు కంపించింది ప్రజల ఆహాకారాలు ఏడ్పులు వినిపించాయి " మీరు పొరపాటు చేస్తున్నారు మీ అంత అదృష్టవంతులు ఎవరూ లేరు. నేను నిత్యం మండిపోతూ వెలుగును ఇస్తుంటాను చంద్రుడు చలువదనంతో మెత్తబడి పోతుంటాడు మేము ఇద్దరం ఒంటరి వాళ్ళమే మాకంటూ ఏ తోడు లేదు. నీకు నీ బిడ్డలు వున్నారు నీకంటూ ఒక చరిత్ర వుంది నిండు ముత్తైదువులా ఎల్లవేళలా కళకళలాడుతూ వుంటావు బాగా ఆలోచించు " అన్నాడు సూర్యుడు. భూమి బాగా ఆలోచించి " అవును సూర్యుడు చంద్రుడు ఇద్దరూ ఒంటరివాళ్ళే నాకు తోడుగా అందరూ వున్నారు అన్నీ వున్నాయి, ఆవేశం కంటే ఆలోచన గొప్పది నిర్ణయం కంటే నిదానం గొప్పది " అనుకుంది కోపం చల్లార్చుకుని పశ్చాత్తాపంతో కుదురుగా కూర్చుంది భూమి. లోకం ఎంతో సంతోషపడింది.

– నరెద్దుల రాజారెడ్డి
9666016636

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| | | 1 | 2 | 3 | 6 | 7 | 8 |
| | | 4 | 3 | 4 | 5 | 15 | 16 |
| 1 | 2 | 5 | 6 | 15 | 16 | 14 | 17 |
| 2 | 9 | 8 | 7 | 14 | 17 | 13 | 18 |
| 3 | 6 | 7 | 8 | 13 | 18 | 7 | 19 |
| 4 | 5 | 8 | 14 | 12 | 19 | 14 | 20 |
| 13 | 14 | 9 | 10 | 11 | 20 | | |
| 11 | 15 | 16 | 17 | 18 | 19 | | |


మగని కాలమందు మగువ కష్టించిన
సుతుల కాలమందు సుఖమునందు
కలిమి లేమి రెండు గల వెంతవారికి
విశ్వదాభిరామ! వినుర వేమ!

భర్తకాలంలో కష్టపడి గృహాన్ని కాపాడుకుంటే, కొడుకులు పెద్దవారైనప్పుడు సుఖపడవచ్చు. ఎంతవారికైనా కలిమి, లేమి రెండూ జీవితంలో వస్తాయి.

## Find the Differences



## MAZE GAME



సూర్య
www.suryaa.com
14.9.2025

### బంధాన్ని విడగొట్టే ఒక విషపు బాణం మాట

# బంధాన్ని నిర్మించే, విడగొట్టే శక్తి

మాటలు... అవి కేవలం పెదవుల నుండి వచ్చే శబ్దాలు కావు, అవి మనిషి మనసును, హృదయాన్ని, ఆలోచనలను ప్రతిబింబించే అద్దాలు. మన జీవితంలో మాటలు పోషించే పాత్ర అపారమైనది. ఒక మంచి మాట ప్రాణం పోయగలదు, అదే ఒక చెడ్డ మాట ప్రాణం తీయగలదు. ముఖ్యంగా, భార్యాభర్తల వంటి సన్నిహిత బంధాల్లో మాటలు ఒక ఆక్సిజన్ లాంటివి. ఆక్సిజన్ లేకపోతే ప్రాణం ఎలా ఉండదో, మాటలు సరిగా లేకపోతే బంధం కూడా బ్రతకదు. ఈ ఆధునిక యుగంలో చాలామంది దంపతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య – నిర్మాణాత్మకమైన సంభాషణ లేకపోవడం.



మాటలు ఎంతో ప్రమాదకరం?

ఒక దెబ్బ తగిలితే ఆ గాయం శారీరకమైనది, తాత్కాలికమైనది. కానీ మాటల గాయం మానసికమైనది, దాని మచ్చలు జీవితాంతం వెంటాడుతాయి.

1. వ్యక్తిగత దాడి ): కోపం వచ్చినప్పుడు మనం సమస్యను వదిలేసి వ్యక్తిపై దాడి చేస్తాం. ఉదాహరణకు, "నువ్వు పని చేయలేదా" అని అనడానికి బదులుగా, "నువ్వు ఎందుకూ పనికిరావు" అని అంటాం. ఈ మాటలు ఎదుటివారి ఆత్మగౌరవాన్ని తీవ్రంగా దెబ్బతీస్తాయి. ఇలాంటి మాటలు విన్నవారు భవిష్యత్తులో తమ అభిప్రాయాలను, భావాలను పంచుకోవడానికి భయపడతారు.

2. విశ్వాసాన్ని నాశనం చేయడం ): "నేను నిన్ను నమ్మను," "నీకు నా మీద ప్రేమ లేదు" వంటి మాటలు ఒక బంధానికి మూలమైన నమ్మకాన్ని పూర్తిగా నాశనం చేస్తాయి. నమ్మకం లేని చోట బంధం నిలబడదు. ఈ మాటలు తిరిగి వెనక్కి తీసుకోలేనివి, వాటి ప్రభావం చాలా లోతుగా ఉంటుంది.

3. శాశ్వతమైన గాయాలు : కోపంలో అన్న మాటలు జ్ఞాపకాల రూపంలో మనసులో శాశ్వతంగా ఉండిపోతాయి. ముఖ్యంగా, "నువ్వు ఎప్పటికీ మారవు," "నీకు ఇది రాదు" లాంటి మాటలు ఒక వ్యక్తి ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసి, వారిపై ఒక నెగటివ్ ముద్ర వేస్తాయి. దీనివల్ల ఆ వ్యక్తి భవిష్యత్తులో ఏదైనా ప్రయత్నం చేయడానికి కూడా వెనకడుగు వేస్తారు.

ఒక అపార్థం నుండి ఒక విషాదం వరకు

ఒక భార్య, భర్త ఆఫీసులో బిజీగా ఉండి ఆలస్యంగా వచ్చాడన్న చిన్న అపార్థానికి ఆత్మహత్యాయత్నం చేయడం అనేది కేవలం ఒక సంఘటన కాదు, ఇది బంధాల్లోని లోపాల గురించి ఒక హెచ్చరిక. ఈ సంఘటన వెనుక ఉన్న మానసిక విశ్లేషణను మనం అర్థం చేసుకోవాలి.

తీవ్రమైన భావోద్వేగాల అదుపు లేకపోవడం : ఇది మానసిక ఆరోగ్యం సరిగా లేని వారిలో కనిపిస్తుంది. చిన్న సమస్యలకే తీవ్రమైన నిర్ణయాలు తీసుకుంటారు. భర్త ఆలస్యంగా రావడం వల్ల కలిగిన నిరాశను, కోపాన్ని భార్య తట్టుకోలేకపోయింది.

దీర్ఘకాలిక ఒంటరితనం, నిరాశ : కేవలం ఒకరోజు ఆలస్యంగా రావడం వల్ల ఆత్మహత్యకు ప్రయత్నించడం సాధ్యం కాదు. బహుశా భార్యలో చాలా కాలంగా ఒంటరితనం, తనను ఎవరూ అర్థం చేసుకోవడం లేదనే భావన పేరుకుపోయి ఉండవచ్చు. ఆ ఒక్క సంఘటన ఆమెలోని నిరాశకు ట్రిగ్గర్ పాయింట్‌గా పనిచేసింది.

భావోద్వేగ బ్లాక్‌మెయిల్ : కొన్ని సందర్భాల్లో ఇటువంటి చర్యలు ఎదుటివారిని తమవైపుకు మలుచుకోవడానికి, తమను నియంత్రించడానికి చేసే ఒక నిస్సహాయమైన ప్రయత్నం కావచ్చు. 'నన్ను పట్టించుకోకపోతే నేను ఇలా చేస్తాను' అనే ఒక భయంకరమైన సందేశం ఇటువంటి చర్యల వెనుక ఉండవచ్చు.

బంధాలను కాపాడుకోవడానికి పరిష్కారాలు

మాటలు ఒక బంధాన్ని దెబ్బతీయకుండా, దాన్ని బలోపేతం చేయాలంటే మనం కొన్ని విషయాలను నేర్చుకోవాలి.

1. విరామం తీసుకోండి : కోపం వచ్చిన వెంటనే మాట్లాడకుండా కొన్ని నిమిషాలు మౌనంగా ఉండండి. దీర్ఘంగా శ్వాస తీసుకోండి. ఇది మీ మెదడును శాంతపరిచి, హేతుబద్ధంగా ఆలోచించడానికి సహాయపడుతుంది.

2. 'నేను' తో ప్రారంభించండి : ఎదుటివారిని నిందించడానికి బదులుగా, మీ భావాలను వ్యక్తపరచండి. "నువ్వు నన్ను పట్టించుకోవు" అని అనడానికి బదులుగా, "నువ్వు అలా చేసినప్పుడు నాకు బాధగా ఉంది" అని చెప్పండి. ఇది సమస్యను పరిష్కరించడానికి సహాయపడుతుంది.

3. వైద్య సహాయం తీసుకోండి: మానసిక ఒత్తిడి, నిరాశ లేదా ఆత్మహత్య ఆలోచనలు ఉన్నట్లయితే, వెంటనే ఒక సైకాలజిస్ట్ లేదా మానసిక వైద్యుడిని సంప్రదించాలి. కేవలం శారీరక గాయాలకు మాత్రమే కాదు, మానసిక గాయాలకు కూడా వైద్యం అవసరం.

4. దంపతుల కౌన్సెలింగ్ : భార్యాభర్తలు కలిసి కౌన్సెలింగ్‌కు వెళ్లడం ద్వారా వారి మధ్య సంభాషణ లోపాలను సరిదిద్దుకోవచ్చు. ఒకరిపై మరొకరికి ఉన్న అపార్థాలను తొలగించుకోవచ్చు.

మాటలు మనకు గొప్ప వరం. వాటిని జాగ్రత్తగా, ప్రేమగా, గౌరవంగా వాడినప్పుడు అవి ఒక బంధాన్ని మరింత దృఢంగా మారుస్తాయి. మాటలను ఆయుధాలుగా కాకుండా, వారధులుగా వాడటం నేర్చుకుందాం. ఎందుకంటే, ఒక దెబ్బ కన్నా మాటల గాయం ఎప్పుడూ ఘోరమైనదే.



. డా హిప్నో పద్మ కమలాకర్
సైకాలజిస్ట్ %డ% హిప్నో థెరపిస్ట్
హైదరాబాద్ - 93900 44031

# నిశ్శబ్దం వెనుక

' పల్లవీ.. నిన్నటి నుంచీ చూస్తున్నాను.. ఎందుకు ఇలా మూడీ గా ఉంటున్నావు..?" లాలనగా అడిగాడు వంశీ.

" ఏం లేదు.. బాగానే ఉన్నాను.. "చెప్పింది పల్లవి. అయినా, ఆమె మాటలో నీరసం.

" లేదు పల్లవీ.. నేను గమనిస్తున్నాను. నీలో ఏదో మార్పు...!"

" అదేం లేదండీ.. టీ తాగుతారా? " టాపిక్ డైవర్ట్ చేసింది పల్లవి.



తనలోని నిర్లిప్తతను వంశీ గమనించాడు. కారణం అడిగాడు. చెపుదామంటే... ఈ వయస్సులో.. 'పెళ్లయి ఇరవై ఏళ్ళు దాటాయి. ఇద్దరు పిల్లలు.. ఉన్నత విద్య కోసం చెన్నై వెళ్ళారు. ఇప్పుడు ఈ కోరికేమిటి? ' అని చిరాకు పడవచ్చు. తన మీద ఉన్న ప్రేమ తగ్గుతుంది. ఒక విధమైన ఏహ్య భావన కలిగితే..! అందుకే స్తబ్దుగా ఉండిపోయింది పల్లవి.

ఆ రాత్రి దగ్గరకు తీసుకుని, " పల్లవీ.. నీలో నాకు ఏదో మార్పు కనబడుతోం ది. ఎప్పుడూ నవ్వుతూ ఉండేదానివి. సరదాగా జోక్స్ వేసేదానివి. నేను సెటైర్స్ వేస్తే నవ్వుతూ ప్రతిస్పందించే దానివి. ఇప్పుడు అదేమీ లేదు. పిల్లలు గుర్తుకు వస్తున్నారా? అంటే.. వాళ్ళు నాలుగు నెలల క్రితమే వచ్చారు. అసలు ఎందుకిలా ఉన్నావ్? ఇన్నేళ్ల మన సాంగత్యంలో నువ్వెప్పుడూ ఏదీ దాచలేదు.." లాలనగా అడిగాడు వంశీ.

అయినా, ఆమె మౌనం వీడలేదు.

తాను ఎందుకు ఇలా ఉందో చెప్పాలని ఆమెకూ ఉంది. కానీ చెప్పలేక పోతోంది.

మరుసటి రోజూ అదే ధోరణి.

ఏదో కోరికతో ఆమె సతమతమవుతుందని భావించాడు వంశీ. అయితే, ఎంత అడిగినా పల్లవి చెప్పటం లేదు. చిరాకు అనిపిస్తోంది వంశీకి.

ఆఫీసుకు వెళ్ళేప్పుడు చెప్పాడు కోపంగా వంశీ.

' చూడు పల్లవీ.. సాయంత్రం నేను ఆఫీస్ నుంచి వచ్చేసరికి నువ్వు నాకు నచ్చిన పల్లవిలా ఉండాలి. లేకపోతే బాగోదు.. " అని.

వంశీ ఆఫీసు కు వెళ్ళాక మరలా ఆలోచనలు. ఈ రోజు తాను ఈ మూడినెస్ నుంచి విముక్తి కాకపోతే వంశీ మరో రూపం చూడవలసి వస్తుందని ఆమెకు తెలుసు.

అయితే, చెప్పేదెలా? ఏమన్నా అనుకుంటాడేమో! ఈ వయస్సుకు ఇదేం బుద్ధి అని చులకన చేస్తే.. జీవితాంతం అపరాధ భావనతో బ్రతకాలి. రెండు రోజుల ఆలోచనలకు ఈ రోజు ఫుల్ స్టాప్ పడేలా ఉంది.

పోనీ, అసలు విషయం దాచి మరో మాట చెప్పుదామా అంటే.. ఆ ' అబద్ధం ' తనకు తట్టడం లేదు. అయినా, తన జీవితంలో ఇంత వరకు అబద్ధం ఆడిన దాఖలాలు లేవు. సో ( .ఈ రోజు శ్రీవారు క్లాస్ పీకడం తాను భరిం చలేదు. సాయంత్రం టీ తాగేటప్పుడు అడిగాడు వంశీ.

" చెప్పు డార్లింగ్.. ఈ సస్పెన్స్ కు తెర దించు ఇక.." అని.

ఇక తప్పలేదు పల్లవికి.

" మొన్న ఆదివారం మనం ఎక్సిబిషన్ కు వెళ్ళాం కదూ! "

" అవును మనమే వెళ్ళాం.. నాకు ఇష్టమైన మిర్చి బజ్జీ, నీకు ఇష్టమైన అప్పడం తిన్నాము.. " వంశీ మొహాన నవ్వు.

" ఇంకా... "

" ఎక్సిబిషన్ అంతా కలియ తిరిగాము. పిల్లలు, పెద్దలు రకరకాలుగా ఎంజాయ్ చేయటం చూసి ఆనందించాము. "

" హూ (.. ఆనందించాము.. "

" ఏమైంది..!?"

" పిచ్చి మొద్దూ.. నేను ఒకచోట ఆగాను. ఎంతసేపు ఇక్కడ నిల్చుంటావ్.. పద.. చూడవలసినవి ఇంకా ఉన్నాయి. అని కసురు కున్నారు.."

" ఆ రంగుల రాట్నం గురించా? తిరిగే వాళ్ళతో పాటు చూసే వాళ్లకు కూడా కళ్ళు తిరుగుతాయి.. అందుకని.."

" అదే చిన్నప్పుడు మా అమ్మ నాన్నలు కూడా ఇదే మాట అని నన్ను ఎక్కనివ్వలేదు.."

" అయితే .. ఈ వయస్సులో..!"

" ఇక చాల్లెండి.. చెప్పలేదు అంటారు.. చెపితే ఇలా..." బుంగమూతి పెట్టింది పల్లవి.

" అయితే, నీకు రంగుల రాట్నం ఎక్కాలని ఉందా!" హేళన ధ్వనించింది వంశీ మాటల్లో..

" అందుకే మీకు ఏమీ చెప్పకూడదు అనుకున్నాను. మళ్లీ నా మూడ్ గురించి గుచ్చి గుచ్చి అడుగుతారు.." బ్లాస్ట్ అయింది పల్లవి.

అప్పుడు అర్థమయింది వంశీకి.

" ఓ.. నీకు రంగుల రాట్నం ఎక్కి తిరగాలని ఉందా? కళ్ళు తిరగవూ.. నాకు భయం.." చెప్పాడు.

" భయం అయితే కళ్ళు మూసుకోండి.. మీ కోసం నేనెన్ని విధాలుగా అడ్జెస్ట్ కావడం లేదు."

బిగ్గరగా నవ్వాడు వంశీ.

' కోరిక ఉంటే తీర్చుకోవాలి. చెప్పడానికి ఇంతగా సస్పెన్స్ తో వేధించాలా?"

" ఇది చెప్పే కోరికనా ఈ వయస్సులో.. మీ బాధ భరించలేక నిజం చెప్పాల్సి వచ్చింది.. " అతని భుజం మీద తల వాల్చి మరలా చెప్పింది..

" ప్రతి ఏటా ఎక్సిబిషన్ కు వెళ్ళినప్పుడల్లా అనుకుంటూ ఉంటాను. నేను కూడా అలా కేరింతలు కొట్టాలని.. ఇక భరించలేక.. నా మనస్సు మీ ముందు విప్పాను.."

పల్లవి నుదుటి మీద చుంబించి.. " నీ కోరిక నేను కాకుండా మరెవరు తీరుస్తారు చెప్పు.. అందుకోసం అయినా మరోసారి ఎక్సిబిషన్ కు వెళ్దాం. సరేనా.. రేపు త్వరగా వస్తాను..రెడీగా ఉండు. నీ కేరింతలను సెల్ఫీ లో బం ధిం చి పిల్లలకు పంపుదాము. ఇప్పుడు నాకు ముగ్గురు పిల్లలన్న మాట.." చిలిపిగా అంటోన్న ప్రియమైన శ్రీవారిని అలా చూస్తూ ఉండిపోయింది పల్లవి.

విప్పారిన ఆమె వదనాన్ని అలా తన్మయంగా చూస్తూ ఉండిపోయాడు వంశీ.

పంతంగి శ్రీనివాస రావు
9182203351.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# అంతర్మథనం



గత ఆరు దశాబ్దాలుగా కనకరాజు కుటుంబానిదే ఆ పంచాయితీపై పెత్తనం. అక్కడ వారు చెప్పిందే చట్టం, పలికిందే ధర్మం. కనకారాజు తండ్రి వీర్రాజు హయాంలో అక్కడ పంచాయితీ ఎలక్షన్లు జరిగేవే కాదు. ఎన్నికలన్నీ ఏకగ్రీవాలే! వీర్రాజు గానీ, వీర్రాజు మద్దతు పొందినవారు గానీ ప్రసిడెంటు అయ్యేవారు. అదే తంతు కనకరాజు హయాంలో కూడా మొదలైంది. కానీ పరిస్థితులు క్రమంగా మారాయి. కనకరాజుపై పోటీ చేసేవారు పుట్టుకొచ్చారు. వారిని కనకరాజు నయానో, భయానో తన ఆధీనంలో పెట్టుకునే వాడు. ఎలక్షన్లు పూర్తయ్యాక కనకరాజుపై పోటీ చేసిన వారు గ్రామాన్ని వదిలిపెట్టి వెళ్లిపోయేవారు. లేకుంటే వారిని కనకరాజు ఈ లోకం నుండే పంపించేవాడు.

"నువ్వుచేసిన పాపాలకు ప్రాయశ్చిత్తం అనుభవించాల్సిందే. భగవంతుడు అన్నీ చూస్తూఉంటాడు. ఈ ప్రపంచంలో న్యాయం, ధర్మం అనేవి బ్రతికే ఉన్నాయి. ఈ పంచాయితీ ఎలక్షన్లతో నీ పతనం ప్రారంభమవుతుంది."కనకరాజు ముందుధైర్యంగా నిలబడి చెప్పాడుపాతికేళ్ళ రఘు.కనకరాజు ముందు నిలబడటం,అతన్ని ఎదిరించి మాట్లాడటం ముందెన్నడూ, ఎవ్వరూ చేయలేదు. అక్కడున్న కనకరాజు అనుచరగణం ఆశ్చర్యంగాచూస్తున్నారు. కనకరాజు కోపానికి రఘు బలికాబోతున్నాడని వారందరూ అనుకున్నారు. రఘు ప్రవర్తన పట్లకనకరాజుకు కోపం రాలేదు. పైగా నవ్వు కూడా వచ్చింది.

"ఎక్కడుంది ధర్మం! ముప్పై యేళ్ళు నా తండ్రి ఈ ఊరిని పాలించాడు. మరో ముప్పై యేళ్లుగా ఈఊరిని నేను నాగుప్పెట్లో పెట్టుకున్నాను. నా తర్వాత నా కొడుకు ఈ ఊరిని శాసిస్తాడు. ఇక్కడ మేము చెప్పిందే వేదం. చేసేదే ధర్మం. నువ్వు నాకుఎదురుగా పోటీలో నిలబడగలవు. కానీ నాపై గెలవలేవు."నవ్వుతూనే కాస్తగట్టిగా చెప్పాడు కనకరాజు.

*****

రఘు చదువుకున్న యువకుడు. మంచివాడు. గ్రామ పజలకు చెందాల్సిన సంక్షేమ పథకాల గురించి వారికి అవగాహన కల్పించేవాడు. వారి హక్కులను వారికి తెలియజేసేవాడు. వారిలో ధైర్యాన్ని నూరిపోసేవాడు. అన్నింటా తానే అన్నట్టు మెలిగేవాడు. అతని నడవడికే అతనిపట్ల గ్రామస్తులలో అభిమానం పెరిగేలా చేసింది. ఇప్పుడు ఏకంగా కనకరాజుపై పోటీ చేయగల ధైర్యాన్ని ఇచ్చింది.

*****

ఎలక్షన్ ప్రక్రియ మొదలయ్యింది. ఎవరూ ఊహించనంతగా గ్రామ ప్రజలలో రఘు వర్గానికి మద్దతు పెరిగింది. దశాబ్దాలపాటుకనకరాజు కుటుంబం చేసిన నేరాలన్నీప్రజలకు తెలుసు. ఎందరో పేద ప్రజల భూములను లాక్కున్నారు. ప్రజల సొమ్మును, శ్రమను దోపిడీ చేశారు. వారిఇళ్లను ఆక్రమించుకున్నారు. వారిపై పెత్తనం చెలాయించారు. ప్రజల పేరు చెప్పిప్రభుత్వ పథకాలను తమ ఇంటికి తెప్పించుకుని తమ జేబులు నింపుకున్నారు. ప్రచారంలో అన్ని విషయాలు ప్రజలకు వివరించాడు రఘు.

జరుగుతున్న సంఘటనలన్నీ కనకరాజుకు ఆశ్చర్యాన్ని కలిగించాయి. గ్రామ ప్రజలు తననువ్యతిరేకిస్తున్నారని అతనికి ఎప్పటినుండో తెలుసు. కానీ బాహాటంగా తనను ఎదిరించే ధైర్యం వారికి ఎక్కడి నుండి వచ్చిందన్నదే సందేహం. అతను రఘు ప్రాణాలను సైతం తీయగలడు. కానీఅందుకు ఇది సరైన సమయం కాదని ఊరుకున్నాడు. ఈసమయంలో రఘును చీమ కుట్టినా ఆ నేరం తనపైన పడుతుందని అతనికి తెలుసు. అందుకే ఈ ఎలక్షన్లుపూర్తయ్యేవరకూ మంచిగా ఉండాలని అనుకున్నాడు. గెలుపే లక్ష్యంగా బరిలోకి దిగాడు. కనకరాజునుండి అన్యాయంగా లాభపడ్డవారు, అప్పులు చేసిఅతని చేతిలో ఆస్తి పత్రాలు పెట్టిన వారు, కుల పిచ్చి కలిగిన అతని కులస్తులు కనకరాజుకు మద్దతుగా నిలబడ్డారు. తాము కనకరాజుకు ఓటు వేయలేదనితెలుసుకుని వారి మనుషులు తమ ప్రాణాలను తీస్తారేమోనని భయపడేవారు, కనకరాజు ఆశచూపే మద్యానికి, డబ్బుకి ఆశపడే మరికొందరు కూడా కనకరాజు పక్కనేనిలబడ్డారు.

కనకరాజుఈ సారి ఇంటింటికీ వెళ్ళి ఓట్లు అడిగాడు. ప్రచారం చేసే రెండు రోజులు ప్రజల కాళ్ళు పట్టుకుంటే, ఐదేళ్లపాటు వారి జుట్టు పట్టుకోవచ్చునని అతడికి తెలుసు. కనకరాజు లాంటి గొప్ప వాడు తమను ఓట్లు అభ్యర్థిస్తున్నాడని జాలిపడిన అమాయకులు కొందరు. అతడు మారిపోయాడని అపోహ పడిన వారు ఇంకొందరు. ఇరు పక్షాలు వార్డు, వార్డు తిరిగి ప్రచారం చేశారు. ఎత్తుకు పైఎత్తులు వేశారు. రఘు తన శక్తినంతటినీ ఖర్చు చేసి కనకరాజుకు ధీటుగా నిలబడ్డాడు.

లిలిలిలిలి

ఓట్లు వేసే రోజు రానే వచ్చేసింది. ఒక్కొక్కరూ లోనికివెళుతున్నారు.ఓటు వేసి బయటకు వస్తున్నారు. అవతల వాడికి దొంగ ఓట్లు పడకుండా రెండు పక్షాల వాళ్ళు కాపుకాస్తున్నారు. ఎప్పటిలాగే కనకరాజు మళ్ళీ ప్రసిడెంట్ అవుతాడని కొందరు అనుకుంటే,రఘుకు గెలిచే అవకాశంఉన్నట్టు కొందరు చెవులు కొరుక్కున్నారు. ఆగ్రామాన్ని దోచుకున్న భూబకాసురుడు ఓడిపోతూ ఉన్నాడన్నది రఘుకు ఓట్లు వేసిన వారి నమ్మకం. అన్నింటినీ ఓ కంట కనకరాజు గమనిస్తూనే ఉన్నాడు. కేవలం రఘును మాత్రమే కాదు, అతనికి బాహాటంగా మద్దతిచ్చిన వారిని సైతం గమనిస్తూనే ఉన్నాడు.

*****

కౌంటింగ్ ప్రక్రియ మొదలయ్యింది. నువ్వా,నేనా అన్నట్టు సాగుతోంది కౌంటింగ్. ప్రతి రౌండ్లోనూ ఆధిక్యం ఇద్దరివైపులా దోబూచులాడుతోంది. తొమ్మిది రౌండ్లు పూర్తయ్యాయి. ఎవరికీ స్పష్టమైన ఆధిక్యం లేదు. ఆఖరి రౌండ్ మాత్రమే మిగిలింది. ఆ వార్డు రఘుకి ఎంతో అనుకూలం. తమ కాలనీ వాళ్ళు ఉండే వార్డే అది. అక్కడ రఘు ఆధిక్యం ఖాయం. రఘు గెలవడం ఖాయం. సంబరాలు మొదలయ్యాయి. రఘు వైపు విజయం ఖాయం అయినట్టే అనుకున్నారంతా. కానీ ఒక్కసారిగాఅక్కడ అలజడిమొదలైంది. ఆఖరి వార్డులోని బ్యాలెట్బాక్సులోని బ్యాలెట్ కాగితాలు ఇంకుతో తడిచిపోయి ఉన్నాయి. కౌంటింగ్అధికారులు అతి కష్టం మీద కొన్ని ఓట్లను లెక్కించారు. ఎన్నో ఓట్లను చెల్లని ఓట్లుగా భావించి పక్కన పడేశారు. రఘు దురదృష్టమో లేక కౌంటింగ్ అధికారుల చేతివాటమో గానీ అనూహ్యంగాపదకొండు ఓట్లతేడాతో రఘుపై కనకరాజు విజయం సాధించినట్టు ఖరారు చేశారు అధికారులు. ఆ వార్డుకు రీ ఎలక్షన్ పెట్టాల్సిందిగా అధికారులను వేడుకున్నాడు రఘు. అతని అభ్యర్ధనను ఎవ్వరూ పట్టించుకోలేదు.

"నేనప్పుడే సెప్పినాను. ఈ ఎలచ్చన్లు, పోటీలు మనకు సరిపడవని! ఆ కనకరాజుతో పోటీ పడే సత్తువ మనకు లేదని. నా మాట ఇనలేదు. ఇప్పుడు ఏమయ్యిందో సూడు. ఆడినిఎదిరించినోడినిపేణాలతో పెట్టే అలవాటు ఆడికి లేదు. పుయ్యి ఆడి కాళ్ళు పట్టుకో. చమించమని కోరు. లేదంటే ఆడు మనల్ని వదలడు. మనకయ్యలు లాక్కుంటాడు. మన మీద తప్పుడు కేసులు పెడతాడు. మనల్ని రోడ్డు కీడుస్తాడు." కన్నీళ్లు పెట్టుకుంటూ రఘును బతిమలాడాడు అతని తండ్రి. అక్కడున్న వారందరూ అతని తండ్రికి వత్తాసు పలికారు.

"అవును! మీ యయ్య చెప్పింది నిజమే! యెల్లి కనకరాజు కాళ్ళు పట్టుకో! లేదంటే నిన్ను మాత్రమే కాదు, నీ పచ్చాన నిలబడ్డ మమ్మల్ని కూడా నాశనంచేస్తాడు వాడు." అందరూ కూడబలుక్కుని రఘును వేడుకున్నారు. రఘుకి ఏం చేయాలోపాలుపోలేదు. వాళ్ళు చెప్పిన దాంట్లో నిజం లేక పోలేదు. ఒక్కో అడుగు వేసుకుంటూకనకరాజు ఇంటికి వెళ్ళాడు రఘు. సంబరాల్లో ఉన్న కనకరాజు వర్గం రఘును చూసిపక్కకు తప్పుకున్నారు. రఘు నెమ్మదిగా కనకరాజు ఇంటికి వెళ్లి అతని ముందునిలబడ్డాడు. తల దించుకుని నిలబడ్డాడు.

"న్యాయం అన్నావు. ధర్మం అన్నావు. ఎక్కడుంది నువ్వు చెప్పిన ధర్మం? తరతరాలుగా మేము ఈ ఊరినిమా కబంధహస్తాల్లో బంధించాము. ప్రజల పొలాలు లాక్కున్నాము. వారికి చెందాల్సిన సంక్షేమ పథకాలన్నీ మా ఇంటికి తెచ్చుకుంటూ ఉన్నాము. మరి నువ్వుచెప్పిన ఆ ధర్మం నన్ను ఏం చేసింది?" రఘు వంక చూస్తూ వెకిలిగా నవ్వుతూఅడిగాడు కనకరాజు.

"ధర్మం అంటే ఏమిటో చెప్పనా?"ఉబికి వస్తున్న కన్నీళ్ళనిదాచుకుంటూ అడిగాడు రఘు.

అతని వంక ఆశ్చర్యంగా చూశాడు కనకరాజు.

"ఒక్కసారి ఆ గదిలోకి వెళ్దామా?" అంటూ ఆ ఇంట్లోని ఓ చీకటి గది చూపించి అడిగాడు రఘు.

"అది మా నాన్నగారి గది. అక్కడేముంది?" ఆశ్చర్యంగా అడిగాడు కనకరాజు.

రఘు మాటల్లోనిఆంతర్యం కనకరాజుకు అర్థం కాలేదు. కాస్త సందేహంగా, అయోమయంగా ఆ గదివైపు నడిచాడు.అతని వెంటేరఘు కూడా నడిచాడు. అక్కడే ఉన్నాడు కనకరాజు తండ్రివీర్రాజు. పడకపై నడవలేని,కనీసం కదలలేని స్థితిలో. ముప్పై యేళ్ళ పాటు ఆ ఊరిని ఏలిన రారాజు అతను. పేరుకి రారాజే గానీ,అతనుచేసినవన్నీ రాక్షస పనులు. అతని హయాంలో ఎన్నోహత్యలు చేయించాడు. మరెన్నో మానభంగాలు చేశాడు. భూ దోపిడీలు చేయించాడు.అయినప్పటికీ వేటికీ సాక్ష్యాలు లేవు. పైకి పెద్ద మనిషే అయినప్పటికీ అతని నిజస్వరూపం ఆ గ్రామంలోని ప్రజలందరికీ తెలుసు. కానీఅతన్ని ఎదిరించే ధైర్యం లేక అందరూ మౌనంగా ఉండేవారు.

అలాంటి వాడు గత పదేళ్లుగా జీవచ్ఛవంలా మంచానికే పరిమితమై పోయాడు. అతని వయసు వాళ్ళందరూ ఎప్పుడో చచ్చిపోయారు. కానీ అతను మాత్రం చావుకోసం ఎదురు చూస్తున్నాడు. తనకు చావును ప్రసాదించమని భగవంతుడిని అనుక్షణం ప్రార్థిస్తున్నాడు. ఆ పడకమీదే మలమూత్రాలు విసర్జిస్తున్నాడు. ఆ ఇంట్లోని వారిని అగచాట్లు పట్టిస్తున్నాడు. ఇంట్లోని వారందరూ అతన్నినిత్యం తిట్టుకుంటూ, అసహ్యించుకుంటూ అతనికి సపర్యలు చేస్తున్నారు.

"నీ తండ్రిఏ రోజూ ధర్మ మార్గంలో నడవలేదు. ధనం, అధికారం ఉందన్న అహంతో రావణుడిలా ప్రవర్తించాడు. ఎందరో చావుకు కారణమయ్యాడు. అలాంటి వాడు ఇప్పుడు చావు కోసం ఎదురుచూస్తున్నాడు. కానీ ఆ భగవంతుడు నీ తండ్రికి చావు ప్రసాదించకుండా, అతను చేసిన పాపాలకు ప్రాయశ్చిత్తంపొందేలా చేస్తున్నాడు. లెక్క సరిచేస్తున్నాడు. ధర్మం అంటే ఏంటో నీ తండ్రికి తెలియజేస్తున్నాడు. నువ్వు కూడా ఎప్పుడో ఒకప్పుడు ధర్మం అంటే ఏంటో తెలుసుకుంటావు. పశ్చాతాపం పొందుతావు. చావు ప్రసాదించమని భగవంతుడిని వేడుకుంటావు." గంభీరంగా చెప్పిబయటికి వచ్చేశాడురఘు.

కనకరాజు తన తండ్రి వీర్రాజు వైపు చూశాడు. వీర్రాజు కళ్ళనుండి కన్నీటి తౌ ంఁ రఘు మాటలకు మద్దతు పలుకుతున్నట్లు నెమ్మదిగా జారుతోంది. వీర్రాజు చూపులు శూన్యం వైపు చూస్తూ ఆ మాటలకు మరింత బలాన్ని చేకూరు-స్తున్నాయి. కనకరాజు మనసులో అంతర్మథనం మొదలైంది.

లి

**(పేట యుగంధర్, 9492571731)**

సూర్య
www.suryaa.com
14.9.2025



# అంతరిక్ష పరిశోధనలో నవ శకం

**భారతదేశం నూతన అంతరిక్ష సాంకేతికతతో విశ్వ రహస్యాల అన్వేషణకు సిద్ధమవుతున్నది. 2023, ఆగస్టు 23న భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) చంద్రుని దక్షిణ ధ్రువంపై చంద్రయాన్%-%3లోని విక్రమ్ ల్యాండర్ 'శివశక్తి' అనే ప్రదేశంలో సురక్షితంగా దిగింది. ఈ విజయాన్ని పురస్కరించుకుని భారత ప్రభుత్వం ఆగస్టు 23ని జాతీయ అంతరిక్ష దినోత్సవంగా జరుపుకుంటున్నది. ఈ మిషన్ విజయం అంతరిక్ష రంగంలో ఒక చారిత్రాత్మక మైలురాయి. భారతదేశం చంద్రునిపై విజయవంతంగా అడుగుపెట్టిన నాల్గవ దేశంగా, దక్షిణ ధ్రువ ప్రాంతాన్ని చేరుకున్న మొదటి దేశంగా అవతరించింది. ఈ దినోత్సవం అంతరిక్ష పరిశోధన ప్రాముఖ్యతపై అవగాహన, విద్యను ప్రోత్సహించడానికి ఒక వేదిక కానున్నది. సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథమెటిక్స్‌లో వృత్తిని కొనసాగించడానికి భవిష్యత్తు తరాలకు ప్రేరణ ఇవ్వనున్నది.**

భారత్ నవ నూతన అంతరిక్ష సాంకేతికతతో విశ్వ రహస్యాల అన్వేషణకు సిద్ధమవుతుంది. ఈ క్రమంలో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ(ఇస్రో) చంద్రుని దక్షిణ ధ్రువంపై చంద్రయాన్-3 లోని విక్రమ్ ల్యాండర్ 'శివశక్తి' అనే ప్రదేశంలో సురక్షితంగా దిగింది. ఈ విజయాన్ని పురస్కరించుకుని భారత ప్రభుత్వం ఆగస్టు 23ని జాతీయ అంతరిక్ష దినోత్సవంగా జరుపుకుంటున్నారు. ఈ మిషన్ విజయం అంతరిక్ష రంగంలో ఒక చారిత్రాత్మక మైలురాయి. భారతదేశం చంద్రునిపై విజయవంతంగా అడుగుపెట్టిన నాల్గవ దేశంగా, దక్షిణ ధ్రువ ప్రాంతాన్ని చేరుకున్న మొదటి దేశంగా అవతరించింది. ఈ దినోత్సవం అంతరిక్ష పరిశోధన ప్రాముఖ్యతపై అవగాహన, విద్యను ప్రోత్సహించడానికి ఒక వేదిక కానుంది. సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథమెటిక్స్ లో వృత్తిని కొనసాగించడానికి భవిష్యత్తు తరాలకు ప్రేరణ ఇవ్వనుంది. ఈ యేడు ఆర్యభట్ట నుండి గగన్యాన్ వరకు: ప్రాచీన జ్ఞానం నుంచి అనంతమైన అవకాశాలు అనే ఇతివృత్తంతో అంతరిక్ష



దినోత్సవం నిర్వహించుకొంటున్నాం. ఇది ప్రఖ్యాత ఖగోళ శాస్త్రవేత్త ఆర్యభట్ట కాలం అనంతరం మిగిలిపోయిన ఖగోళ విజ్ఞాన అన్వేషణతో భవిష్యత్తు అంతరిక్ష కార్యక్రమాలలో దూసుకుపోవాలని నొక్కి చెబుతుంది.

శాస్త్ర పరిశోధనల రంగంలో భారత్ గొప్ప ముందడుగు వేసింది. 'లిగో%-%ఇండియా' ఏర్పాటు సైన్స్ చరిత్రలో ఓ సువర్ణాధ్యాయం. విశాల విశ్వం మొత్తం పరచుకుని ఉన్న గురుత్వ తరంగాలను నేరుగా గుర్తించడం ఈ ప్రాజెక్టు లక్ష్యం. అమెరికా సహకారంతో మహారాష్ట్రలో ఏర్పాటవుతున్న ఈ ప్రాజెక్టు 2030 కల్లా పనులు ప్రారంభించవచ్చు. ఇప్పటివరకూ విశ్వాన్ని కేవలం విద్యుదయస్కాంత తరంగాల దృష్టిలోనే చూసేవారు. గురుత్వ తరంగాలకు న్యూట్రినోలు, ఖగోళ కిరణాలు కూడా తోడయితే అంతరిక్షంలో జరిగే సంఘటనలను భిన్న రీతుల్లో పరిశీలించేందుకు అవకాశం ఏర్పడుతుంది. ఎక్కడో కోటానుకోట్ల కిలోమీటర్ల దూరంలోని న్యూట్రాన్ స్టార్లు, కృష్ణబిలాలకు సంబంధించిన గురుత్వ తరంగ ఘటనలను కూడా పరిశీలించవచ్చు. విశ్వ రహస్యాల ఛేదనలో ఇదొక అద్భుతమైన ప్రయత్నం అవుతుంది.

శాస్త్ర పరిశోధనల రంగంలో భారత్ మరో మేలి ముందడుగు వేసింది. అంతర్జాతీయ సైన్స్ ప్రాజెక్టులో భాగంగా భారత్లో 'ద లేజర్ ఇంటర్ఫెరోమీటర్ గ్రావిటేషనల్%-%వేవ్ అబ్జర్వేటరీ' క్లుప్తంగా 'లిగో' ఏర్పాటు కానుండటం దీనికి కారణం. కేంద్ర కేబినెట్ ఇటీవలే ఈ ప్రాజెక్టుకు ఆమోదముద్ర వేయడం సైన్స్ చరిత్రలో ఓ సుదినమని చెప్పాలి. అంతేకాదు... అనేక ఇతర ప్రాథమ్యాలను పక్కనబెట్టి ప్రధాని నరేంద్ర మోదీ, ఆయన సైన్స్ బృందం ఈ ప్రాజెక్టు అమలుకు పూనుకోవడం గొప్ప పరిణామం.

### చంద్రునిపై భారత ప్రణాళికలు

భారతదేశం అంతరిక్ష రంగంలో నవ శకానికి నాంది పలకడానికి సిద్ధమైంది. 2040 నాటికి భారతీయ వ్యోమగామిని చంద్రుడిపైకి పంపాలనే ప్రతిష్టాత్మక లక్ష్యాన్ని ఇస్రో నిర్దేశించుకున్నది. ఈ లక్ష్య సాధన దిశగా ప్రయాణించడానికి గగన్ యాన్ మిషన్ కీలకం కానుంది. ఇందులో భూమికి దగ్గరగా 400 కిలోమీటర్ల దూరంలో భూ కక్ష్యలోకి పంపి, వారిని సురక్షితంగా తిరిగి తీసుకురావడం ఈ మిషన్ తొలి లక్ష్యం. ఇందులో భాగంగా మొదట 2026 నాటికి వ్యోమమిత్ర అనే రోబోను అంతరిక్షంలోకి పంపనున్నారు. అనంతరం 2027లో మానవ సహిత అంతరిక్ష యాత్ర గగన్ యాన్ మిషన్ చేపట్టనున్నారు. మరోవైపు మానవ సహిత

సూర్య
www.suryaa.com
ఆదివారం అనుబంధం
14.9.2025

చంద్రుడియాత్రకు ముందు ఇస్రో 2035 నాటికి సొంతంగా ఒక అంతరిక్ష కేంద్రాన్ని నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నది. అనంతరం మానవ సహిత చంద్రుడియాత్రకు సిద్ధం కానుంది.

చంద్రయాన్- 4 లో చంద్రుడి ఉపరితలం నుంచి నమూనాలను సేకరించి భూమికి తిరిగి తీసుకురావడం ఈ మిషన్ ప్రధాన లక్ష్యం. ఎల్విఎం అనే పెద్ద రాకెట్లతో డాకింగ్ ద్వారా ఈ ప్రయోగం నిర్వహించనున్నారు. ఈ సాంకేతికత భవిష్యత్తులో మానవ సహిత యాత్రలకు, అంతరిక్ష కేంద్రాల నిర్మాణానికి చాలా అవసరం. ఇటీవల భారత వాయుసేన పైలట్, గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా యాక్సియం-4 మిషన్లో ముగ్గురు వ్యోమగాములతో కలిసి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి ప్రయాణించి తిరిగి వచ్చాడు. భారతీయ వ్యోమగామి రాకేశ్ శర్మ రోదసిలో విహరించిన నాలుగు దశాబ్దాల తర్వాత మరో భారతీయుడు అంతరిక్షంలోకి దూసుకెళ్లాడు. ఇదీ భవిష్యత్తులో భారత్ చేపట్టబోయే మానవసహిత యాత్రలకు నాంది అని పలువురు అభివర్ణించారు. చంద్రయాన్- 3 విజయవంతం అయిన తర్వాత, జపాన్ స్వయంగా భారత్ సహకారం కోరింది. దీనితో ఇస్రో, జపాన్ అంతరిక్ష సంస్థ జాక్స కలిసి చంద్రయాన్-5/లూపెక్స్ః మిషన్ కోసం పనిచేయాలని నిర్ణయించారు.

**అంతరిక్ష రంగంలో ప్రైవేట్ భాగస్వామం**

భారత అంతరిక్ష కార్యక్రమాలు ఆధునికంగా ముందుకెళ్లడానికి, ప్రజల దైనందిన జీవితాన్ని మెరుగుపరచడానికి సహాయపడుతున్నాయి.

అంతరిక్ష ప్రయోగాలకు కేంద్రమైన ఇస్రో సౌండింగ్ రాకెట్ తో మొదలు పెట్టి నేడు పిఎస్ఎల్వి , జిఎస్ఎల్వి, ఎల్విఎం లాంటి రాకెట్లతో బారి ఉపగ్రహాలను ప్రయోగిస్తుంది. అత్యంత ఖచ్చితత్వంతో తక్కువ ఖర్చుతో ఉపగ్రహాలు ప్రయోగిస్తున్నది. మరోవైపు వాణిజ్య ఉపగ్రహాలతో విదేశీ మారకద్రవ్యాన్ని అర్జిస్తుంది. ఇస్రో ప్రయోగించే ఉపగ్రహాలతో వాతావరణ సూచన, సమాచార మార్పిడి (టీవీ, ఇంటర్నెట్), నావిగేషన్ (%ూూ%), భూమి పరిశీలన (పర్యావరణ మార్పులు, విపత్తులు), శాస్త్రీయ పరిశోధన,రక్షణ వంటి అనేక ప్రయోజనాలు చేకూరుతున్నాయి. మరోవైపు ఇస్రో పునర్వినియోగ రాకెట్ల(పుష్పక్) తయారీ, చిన్న రాకెట్ల ప్రయోగ వేదికను సిద్ధం చేస్తుంది. వీటితో తక్కువ ఖర్చుతో ఉపగ్రహాల ప్రయోగం మరియు చిన్న ఉపగ్రహాల సత్వర ప్రయోగానికి బీజం పడనుంది. భారత ప్రభుత్వం భారత అంతరిక్ష విధానం 2023 ను తీసుకువచ్చింది. అంతరిక్ష రంగంలో ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహించడం. తద్వారా దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం. ఈ విధానం ద్వారా అంతరిక్ష సంబంధిత కార్యకలాపాల్లో ప్రైవేట్ సంస్థల భాగస్వామ్యాన్ని పెంచడం, పరిశోధన, అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటికే ప్రైవేట్ రంగంలో అగ్నికుల్ కాస్మోస్ , స్కైరూట్ ఏరోస్పేస్ సంస్థలు అంతరిక్ష ఉపగ్రహ వాహననౌకల తయారీకి సిద్ధమైనది.

భారతదేశంలో లిగో ప్రాజెక్టు పూర్తిస్థాయిలో పనిచేయడం మొదలుపెట్టినప్పుడు ఈ ప్రపంచానికి ఆకాశం మొత్తాన్ని చూసేందుకు వీలవుతుంది. ఏ దిక్కున ఎప్పుడు రెండు కృష్ణబిలాలు ఢీకొంటాయి? లేదా రెండు భారీ నక్షత్రాలు లయమైపోతాయో నిర్ధారించ కునే సామర్థ్యం లభిస్తుంది. అమెరికాతో కలిసి చేపట్టనున్న ఈ ప్రాజె క్టులో భాగంగా మహారాష్ట్రలోని హింగోలి ప్రాంతంలో భారీ డిటెక్టర్ ఒకదాన్ని ఏర్పాటు చేయనున్నారు. అమెరికాలోని లిగో కేంద్రాలతో కలిసి ఈ డిటెక్టర్ కూడా పనిచేస్తుందన్నమాట. న్యూట్రాన్ స్టార్లు, కృష్ణబిలాలకు సంబంధించిన గురుత్వ తరంగ ఘటనలను వీటిద్వారా పరిశీలించవచ్చు. అంతేకాకుండా... సుమారు 1,300 కోట్ల ఏళ్ల క్రితం మహా విస్ఫోటం కారణంగా పుట్టిందని నమ్ముతున్న విశ్వం తొలికాలం నాటి ప్రకంపనలనూ గుర్తించేందుకు బహుశా అవకాశం

> **భారతదేశం అంతరిక్ష కేంద్రం: 2035 నాటికి భారత్ సొంత అంతరిక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేస్తుందని ఇప్పటికే కేంద్ర మంత్రి జితేంద్రసింగ్ తెలిపారు. ఇది అమెరికా వంటి దేశాలతో సమానంగా ఉంటుంది.**
>
> **గగన్‌యాన్ మిషన్: భారతదేశం యొక్క మొట్టమొదటి మానవ అంతరిక్ష యాత్ర "గగన్‌యాన్" ప్రాజెక్టు, 2024 చివరికి లేదా 2026 ప్రారంభంలో మొదటి భారతీయ వ్యోమగామి అంతరిక్షంలోకి వెళ్లనుంది.**
>
> **డీప్ ఓషన్ మిషన్: భారత్ ప్రారంభించే మొదటి మానవ సహిత సముద్ర అన్వేషణ మిషన్ "సముద్రయాన్" పరిధిలో మత్స్య-6000 అనే జలాంతర్గామిని అభివృద్ధి చేస్తోంది. ఈ జలాంతర్గామి 6,000 మీటర్ల లోతు వరకు చేరగలదు. దీని ద్వారా సముద్ర వనరులను మరియు జీవ వైవిధ్యాన్ని అధ్యయనం చేయవచ్చు**
>
> **ఉపగ్రహ ప్రయోగాలు: 432 విదేశీ ఉపగ్రహాలను శ్రీహరికోట నుంచి ప్రయోగించిన భారత్, వీటిలో 90% ఉపగ్రహాలను గత దశాబ్దంలో ప్రయోగించింది**
>
> **బయో-ఎకానమీ: పారిశ్రామిక విప్లవం ప్రేరేపించే అంశంగా బయో-ఎకానమీ ప్రాధాన్యత ఎంతో ఉంది.**

ఉంటుంది. యూరప్, జపాన్ లలోనూ లో డిటెక్టర్లు ఏర్పాటైతే అది ఒక ప్రపంచ నెట్వర్కా మారిపోతుంది.

భారత్లోని లిగో డిటెక్టర్ పని మొదలు కాగానే... ఇప్పటికే అందుబాటులో ఉన్న రేడియో, ఆప్టికల్ టెలిస్కోపుల సాయంతో మరిన్ని అద్భుతమైన ఆవిష్కరణలకు నాంది పలకనుంది. ఖగోళ ఘటనలు జరిగేందుకు కొన్ని నిమిషాల ముందునాటి కాలానికి చేర్చడం ద్వారా ఇది సాధ్యమవుతుంది. అమెరికా డిటెక్టర్లకు దూరంగా ఉన్న కారణంగా భారత్లోని డిటెక్టర్ ఇప్పటివరకూ చూడని ప్రాంతాలపై దృష్టి పెట్టవచ్చు.



భారత్లో లిగో డిటెక్టర్ ఏర్పాటు అంతర్జాతీయ దృష్టికోణంలోనూ చాలా ముఖ్యమైన ఘటనగా చెప్పుకోవాలి. ఎందుకంటే ఈ డిటెక్టర్ ఖగోళ ఘటనలను చూడగలిగే సామర్థ్యాన్ని గణనీయంగా పెంచనుంది కాబట్టి! ఈ దేశ గడ్డపై ఓ అరుదైన పరిశోధనశాల ఏర్పా టైతే... మొదలైన తొలిరోజు నుంచి అంతర్జాతీయ స్థాయి మౌలిక పరి శోధనలు చేపడితే అది మనందరికీ గర్వకారణమైన అంశమే అవు తుంది. పైగా ఇదో అంతర్జాతీయ ప్రాజెక్టు. రియల్టైమ్లో పరస్పర సహకారం అవసరం అవుతుంది.

ఈ క్రమంలో కొత్త ఆలోచనలు పురుడు పోసుకుంటాయి. కొంగొత్త ప్రాజెక్టులు పుట్టుకొచ్చే అవకాశం ఉంటుంది. భారతీయ శాస్త్రవేత్తలు ఈ రంగంలో తగిన అనుభవాన్ని గడించేందుకు సువర్ణావకాశమిది.

**పరిశోధనకు బడ్జెట్ కేటాయించాలి.**

అభివృద్ధి చెందిన దేశాలకు దీటుగా భారత్ అంతరిక్ష ప్రయోగాలు కొనసాగుతున్నప్పటికీ...భారతదేశం అంతరిక్ష ఆర్థిక వ్యవస్థలో కేవలం 2 శాతం మాత్రమే కలిగి ఉంది. దీన్ని ఇంకా పెంచాల్సిన అవసరం ఉంది.

అంతరిక్ష ప్రయోగాల పట్ల పిల్లలు, యువతలో ఆసక్తిని పెంచాలి. వీటిపై మక్కువ ఉన్న విద్యార్థులను ప్రోత్సాహించేందుకు ఇస్రో యువిక (యంగ్ సైంటిస్ట్)- 2025 కార్యక్రమం నిర్వహిస్తున్నది. ఉన్నత విద్య, పరిశోధనలో యువ భాగస్వామ్యాన్ని పెంచాలి. అంతర్జాతీయ ప్రమాణాలతో పోలిస్తే మన విద్య వ్యవస్థలో నాణ్యత చాలా తక్కువ. మంచి విద్య, ఉద్యోగాల కోసం అమెరికా, బ్రిటన్, జర్మనీ వంటి దేశాలకు మన మేథో వలసలు జరుగుతున్నాయి. మరోవైపు, భారత్లో ఉన్నత విద్యలో చేరుతున్న విద్యార్థుల సంఖ్య 28 శాతమే. దీన్ని 2035 కల్లా 50 శాతానికి పెంచాలనీ, మన విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో విద్యను అందించాలని 2020 నూతన విద్య విధానం లక్షిస్తోంది. దీనికి అనుగుణంగానే విదేశీ వర్సిటీలకు భారత్ స్వాగతం పలికారు. ప్రవేట్ యూనివర్సిటీలకు కూడా స్వీకారం చుట్టారు. కానీ వీటి నాణ్యత ప్రమాణాలు ప్రశ్నార్థకమే. ఇందులో పేద బడుగు బలహీన వర్గాలు చదవడం కష్టమే. ప్రపంచంలో అత్యధిక జనాభా గల భారతదేశం నోబెల్ విజేతలలో వెనుకబడినది. ఇవి మన పరిశోధన, అభివృద్ధి, ఆవిష్కరణల కు నిదర్శనం. శాస్త్ర పరిశోధనలకు మన జీడీపీ లో ఒక శాతం లోపే మాత్రమే ఖర్చు చేస్తున్నారు. కావున పరిశోధన, అభివృద్ధికి మరింత బడ్జెట్ కేటాయించి నవ నూతన ఆవిష్కరణలతో ముందుకెళ్లాలి. ఉద్యోగాల సృష్టి జరగాలి.

అప్పుడే వికసిత్ భారత్ 2047 కల సహకారం అవుతుంది.

**సంపతి రమేష్ మహారాజ్**
**7989579428**



ఆదివారం అనుబంధం

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com


14.9.2025

# కన్యారాశిలోకి సూర్య గ్రహ సంచారము

(17.09.2025 నుండీ 16.10.2025 వరకూ)

**మేషరాశి.... (అశ్విని 1 2 3 4,భరణి 1 2 3 4,కృతిక 1వ పాదం) (నామ నక్షత్రములు: చూ, చే ,చొ, లా,లీ, లూ, లే, లో,అ)**

మేష రాశి వారికి, సూర్యుడు ఐదవ ఇంటి అధిపతి మరియు ఆరవ ఇంట్లో సంచారము చేస్తాడు. మీ పిల్లల ఆరోగ్యంలో సమస్యలు, మనస్సు స్థిరత్వం లేక , అనేకమైన అభద్రతా భావాలు. కెరీర్ విషయంలో పని ఒత్తిడికి గురయ్యే అవకాశం ఉంది ఆ కారణంగా, మీరు ఉద్యోగ మార్పు కోసం ప్రయత్నిస్తారు. వ్యాపార రంగంలో, మీ అంచనాలు తగినట్లుగా పెద్దగా విజయాన్ని ఎదుర్కోలేకపోవచ్చు. ధనపరంగా, ఎక్కువ ఖర్చులను ఎదుర్కొంటున్నప్పటికీ ఎక్కువ డబ్బు లాభాలను పొందే అవకాశం. సంబంధాల విషయంలో వాదనలను నివారించాలి ఆరోగ్య పరంగా, జీర్ణ సమస్యలు వచ్చే అవకాశాలు ఉన్నందున జాగ్రత్తగా ఉండాలి.



**వృషభరాశి...(కృతిక 2,3,4,రోహిణి 1 2 3 4,మృగశిర 1 2 పాదాలు) (నామ నక్షత్రములు:ఈ, ఊ, ఎ, ఓ, వా, వీ, వూ, వె, వో)**

వృషభ రాశి వారికి, సూర్యుడు నాల్గవ ఇంటి అధిపతి మరియు ఐదవ ఇంట్లో సంచారము, పిల్లల పురోగతిపై ఎక్కువ ఆసక్తి. కెరీర్ విషయంలో, ఎక్కువ మీ ఉన్న తాధికారుల నుండి పని ఒత్తిడిని ఎదు-ర్కోవచ్చు. ఉన్నతాధికారుల ప్రశంసలు పొందలేకపోవచ్చు. వ్యాపార రంగంలో, మంచి అవకాశాలను కోల్పోవచ్చు, ఇది వ్యాపారంలో విజయం సాధించడానికి మీ ఆత్మ విశ్వాసాన్ని తగ్గిస్తుంది. డబ్బు విషయంలో, ఈ సమయంలో మీరు అధిక లాభాలను పొంద లేకపోవచ్చు ఎందుకంటే అదృష్టం మీకు అనుకూలం తక్కువ. వ్యక్తిగతంగా, మీ వైపు అవగాహనలోపం వల్ల మీరు మీ జీవిత భాగస్వామితో అపార్థాలు అశాంతి. ఆరోగ్య విషయంలో, కడుపు సంబంధ ఆందోళన.

**మిధున రాశి...(మృగశిర 3 4,ఆరుద్ర 1 2 3 4,పునర్వసు 1,2,3 పాదాలు) (నామ నక్షత్రములు: కా, కి, కూ, ఖం , ఙ్జ, చ్ఛ, కే, కో, హ, హి)**

మిధున రాశి వారికి, సూర్యుడు మూడవ ఇంటి అధిపతి మరియు నాల్గవ ఇంట్లో సంచారము పిల్లల నుండి ఎక్కువ ఆనందాన్ని వారి మద్దతు తో ఆనందం, ఎక్కువ లాభాలను సంపాదనలో విజయం. కెరీర్ పరంగా, మీరు కొత్త ఉద్యోగ, కొత్త పనుల,ఆన్ సైట్ అవకాశాలు. వ్యాపారపరంగా, మీరు సాధారణ వ్యాపారం,స్పెక్యులేషన్ వ్యాపారంలో ఆలోచనలు. డబ్బు పరంగా, ఎక్కువ ఆదా చేయడం, ధనం కూడ బెట్టు కోగలుగుతారు. సంబంధాల విషయంలో, మీ జీవిత భాగస్వామితో సంతోషకరమైన క్షణాల ఆస్వాదన. జీవిత భాగస్వామితో వాతావరణం అనుకూలం. ఆరోగ్య పరంగామీ ఆనందం మంచి ఆరోగ్యంగా ఉంచుతుంది. అలాగే, మీరు అధిక రోగనిరోధక స్థాయిలను కలిగి, ఆరోగ్యాన్ని కాపాడుకుంటారు

**కర్కాటక రాశి...(పునర్వసు 4, పుష్యమి 123 4, ఆశ్లేష 1 2 3 4 పాదాలు) (నామ నక్షత్రములు: హి, హూ,హే,హొ,డా,డీ,డూ, డే, డో)**

కర్కాటక రాశి వారికి, సూర్యుడు రెండవ ఇంటి అధిపతి మరియు మూడవ ఇంట్లో సంచారము అభివృద్ధిలో సమస్యలు, చేస్తున్న ప్రయత్నాలలో జాప్యాలు. మీరు ప్రయా ణం లో విలువైన వస్తువులను కాపాడుకోవాలి. కెరీర్ విషయం అధిక పురోగతి లేక సంతృప్తి తగ్గిఉద్యోగాన్ని మార్చవచ్చు. వ్యాపార పరంగా, నిర్వహణ లోపంప్రణాళిక లేకపోవడం వల్ల లాభా ల, పోటీల ఆసక్తి తగ్గుతుంది, ప్రయాణంలో నిర్లక్ష్యం, ప్రణాళిక లేకడబ్బును కోల్పోయే అవకాశం. వ్యక్తిగత విషయాల్లో జీవిత భాగస్వామితో సంబంధాన్ని ఇబ్బంది పెట్టే మాటల యుద్ధలకి దూరం ఉండాలి. ఆరోగ్యపరంగా, జీర్ణ సంబంధిత సమస్యలు, భుజాలలో నొప్పి.

**సింహరాశి...(మఖ 1 2 3 4, పుబ్బ 1 2 3 4, ఉత్తర 1వ పాదం) (నామ నక్షత్రములు: మా, మీ, మూ, మే, మో, టా, టీ, టూ, టే)**

సింహ రాశి వారికి, సూర్యుడు మొదటి ఇంటి అధిపతి రెండవ ఇంట్లో సంచా రము కుటుంబంలో సమస్యలను, డబ్బు కొరతను, వివాదాల అవకాశం. కెరీర్ లో ఉ న్నతాధికారులతో మాటలతో గొడవలు, మీపై విధించబడిన పని ఒత్తిడి వల్ల కావచ్చు.దాని ని ఆదిగమించాలి. వ్యాపార పరంగా, మీరు ఎక్కువ పోటీని,నష్టాన్ని ఎదుర్కొనే అవకాశం, జీవిత భాగస్వామితో వివాదాలను ను ఆదిగమించాలి. డబ్బు విషయంలో, సంపాదించే డబ్బు లాభాలు, ఎక్కువ ఖర్చులు మిశ్రమం. వ్యక్తిగతంగా, ఈ సమయంలో కుటుంబ వర్గాలలోని వివాదలు, జీవిత భాగస్వామితో వాదనలు. ఆరోగ్య పరంగా, మీరు కంటికి సంబంధించిన చికాకులను ఎదుర్కోవచ్చు, అది మీకు ఇబ్బంది కలిగించవచ్చు.

**కన్యా రాశి...(ఉత్తరఫల్గుణి 2 3 4,హస్త 4,చిత్త 1 2 పాదాలు) (నామ నక్షత్రములు: టో,పా,పి,పూ,షం,ణా,పే,పో)**

కన్య రాశి వారికి, సూర్యుడు పన్నెండవ ఇంటి అధిపతి మరియు మొదటి ఇంట్లో సంచారము, ప్రయత్నాలలో చాలా జాప్యాల, సుదీర్ఘ ప్రయాణాలకు అవకాశం కెరీర్ పరంగాతీవ్రమైన పని ఒత్తిడికి గురయ్యే అవకాశం,కొంత సంక్షిప్త ప్రణాళిక చేయలి. వ్యాపారపరంగా, లాభాలకి ఎక్కువ కృషి, అంత సాధ్యం కాకపోవచ్చు. డబ్బు విషయంలో ఎక్కువ ఖర్చులను అధిగమించాలి. వ్యక్తిగతంగా, మీ జీవిత భాగస్వామితో ఇగో సమస్యలు ఆరోగ్యకరమైన బంధము విషయాల్లో జాగర్త. ఆరోగ్య పరంగా, మీరు అనారోగ్యకరమైన ఆహారం తీసుకోవడం మానేయాలి.

**తులా రాశి...(చిత్త 3 4,స్వాతి 1 2 3 4, విశాఖ 1 2 3 పాదాలు) (నామ నక్షత్రములు: రా, రి, రూ, రె, రో, తా, తీ, తూ, తే)**

తులా రాశి వారికి సూర్యుడు పదకొండవ ఇంటి అధిపతి మరియు పన్నెండవ ఇంట్లో సంచారము విజయం మరియు వైఫల్యాలు రెండింటినీ ఎదుర్కోవచ్చు. మీరు సంతృప్తి చెందకపోవచ్చు. కెరీర్ పరంగా, మీరు విదేశాలలో కొత్త ఉద్యోగ అవకాశాలు, పెద్ద ఆనందాన్ని పొందటం కష్టం. వ్యాపార రంగంలో, ఎక్కువ నష్టాలు మరియు పోటీదారుల నుండి భారీ ఒత్తిడికి అవకాశం, డబ్బు విషయంలోఎక్కువ డబ్బు సంపాదించడంలో హెచ్చు తగ్గులు, వ్యక్తిగతంగా జీవిత భాగస్వామితో కమ్యూనికేషన్లో సమస్యలు ఎదు-ర్కోవచ్చు. ఆరోగ్య పరంగా జీర్ణ సంబంధిత సమస్యలను అధిగమించాలి.

**వృశ్చిక రాశి...(విశాఖ 4,అనురాధ 1 2 3 4, జేష్ఠ 1 2 3 పాదాలు) (నామ నక్షత్రములు: తో, నా, నీ, నూ, నె, నో, యా, యీ, యు)**

వృశ్చిక రాశి వారికి, సూర్యుడు పదవ ఇంటి అధిపతి మరియు పదకొండవ ఇంట్లో సంచారము, మీ ప్రయత్నాలలో విజయం సాధన మరియు మీ కోరికల ను నెరవేర్చుకునే స్థితి, లక్ష్యాలను నిర్దేశించు కోగలుగుతారు. కెరీర్ పరంగా, మీరు కొత్త ఉద్యోగానికి ప్రయత్నాలు చేస్తారు ఇది బాగా అభివృద్ధి చెందడానికి తగిన అవకాశం. వ్యాపారపరంగా, మీరు అధిక లాభాలను ఆర్జన విజయం సాధించడానికి సరైన సమయం, కొత్త వ్యాపార ఆలోచనలు. డబ్బు విషయంలో, ధన లాభాలతో మరింత ఆదా చేయడానికి మీ పరిధి పెంచుకుంటారు. వ్యక్తిగతంగా, మీ జీవిత భాగస్వామితో అనుకూలం. ఆరోగ్య పరంగాఅధిక శక్తిని కలిగి ఉత్సాహంగా ఉంటారు.

**ధను రాశి...(మూల 1 2 3 4,పూర్వాషాఢ 1 2 3 4,ఉత్తరాషాఢ 1వ పాదం) (నామ నక్షత్రములు: యే, యో, భా,భీ, భూ, ధ, ఫ, డా, భే)**

ధనుస్సు రాశి వారికి, సూర్యుడు తొమ్మిదవ ఇంటి అధిపతి మరియు పదవ ఇంట్లో సంచారము మీరు ఉన్నత లక్ష్యాలతో ఉంటారు. కెరీర్ పరంగా, మీరు కొత్త ఉద్యోగ అవకాశాలు, విజయం సాధనకి మార్గనిర్దేశం ఒక వ్యాపారవేత్తగా ఉన్నత ఆశయాలతో అధిక లాభాలను సంపాదించడంలో మీకు మంచి ప్రమాణాలను ఏర్పరుచుకుంటారు డబ్బు విషయంలో ఎక్కువ డబ్బు సంపాదించడానికి మరియు ఆదా చేయడానికి అవకాశం ఉంటుంది. వ్యక్తిగతంగా,జీవిత భాగస్వామితో సంబంధంలో అధిక ఆనందాన్నిపొందుతారు. ఆరోగ్య పరంగా, ఆరోగ్య సమస్యలకు తక్కువ అవకాశం ఉంటుంది.

**మకర రాశి...(ఉత్తరాషాఢ 2 3 4, శ్రవణం 1 2 3 4, ధనిష్ఠ 1 2 పాదాలు) (నామ నక్షత్రములు: భ,జా,జి,ఖి,ఖు,ఖే,ఖో,గా,గి)**

మకర రాశి వారికి, సూర్యుడు ఎనిమిదవ ఇంటి అధిపతి మరియు తొమ్మిదవ ఇంట్లో సంచారము కుటుంబ సభ్యులతో వివాదాలను అధిగామించలి. కెరీర్ విషయంలో మీ అధిక పురోగతికి అవకాశం తక్కువ. వ్యాపారపరంగా అధిక లాభాలను పొందడానికి ప్రణాళిక వ్యూహాలను రూపొందించాలనుకుంటే మరింత పరిశీలన అవసరం. డబ్బు విషయంలో ఎక్కువ ఖర్చులు వ్యక్తిగతంగా కుటుంబ వర్గాలలోని వివాదాలు జీవిత భాగస్వామితో వాదనలు.
ఆరోగ్యపరంగా కంటికి సంబంధించిన చికాకుల అవకాశము

# మానసిక రుగ్మతల చికిత్సకు వెనుకంజ వేయవద్దు !

పపంచవ్యాప్తంగా ఒక బిలియన్ కన్న ఎక్కువగా, అనగా దాదాపు 12 శాతం ప్రజలు మానసిక ఆరోగ్య (మెంటల్ హెల్త్ డిసార్డర్స్) రుగ్మతలతో సతమతం అవుతున్నారని , దీని వల్ల కుటుంబాలు ఆర్థికంగా చితికి పోతూ, పేదరికం పెరుగుతున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ, డబ్ల్యూహెచ్ఓ తాజా నివేదిక స్పష్టం చేస్తున్నది.

"ప్రపంచ ప్రస్తుత మానసిక ఆరోగ్యం (వరల్డ్ మెంటల్ హెల్త్ టుడే)" అనే నివేదికతో పాటు "మానసిక ఆరోగ్య అట్లాస్ 2024(మెంటల్ హెల్త్ అట్లాస్ 2024)" అనే పేరుతో తాజాగా విడుదలైన నివేదికల రూపంలో పలు గంభీరమైన మానసిక ప్రజారోగ్య అంశాలు బయట పడ్డాయి. మానసిక అనారోగ్యాలకు ప్రధాన కారణాలుగా ఆందోళన (ఆంగ్జైటీ), నిరాశ (డిప్రెషన్) విష వలయంలో చిక్కిన అభాగ్యులు, ముఖ్యంగా యువత, మానసిక రుగ్మతలకు లోనవుతున్నారని నివేదిక బహిర్గతం చేయడం కొంత కలవరానికి కారణం అవుతున్నది. ప్రపంచవ్యాప్తంగా ఆత్మహత్యలు పెరుగుతున్నాయనే ఆందోళనల నడుమ మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడాని ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రతి ఏట "ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినం" పాటించుట ఆనవాయితీగా మారింది.

**ప్రమాదకరంగా మారుతున్న మానసిక రుగ్మతలు:** నేడు అనేక ప్రపంచ దేశాలు మానసిక అనారోగ్యాలకు సరైన సమాధా నంగా పలు పథకాలు, పాలసీలు, నిధుల కేటాయింపు చేయడం కొనసాగు తున్నాయి. అన్ని వయస్సుల ప్రజలు, ఆదాయ వర్గాలు, అన్ని దేశాలు, స్త్రీ పురుషులు కూడా మానసిక ఆరోగ్య రుగ్మతల వలలో చిక్కడం గమనిం చా రు. రెండవ అతి పెద్ద దీర్ఘకాలిక ప్రజారోగ్య సమస్యగా మానసిక అనారోగ్య రుగ్మతలు అవతరించడం వల్ల మానవాళి శ్రేయస్సుకు భంగం కలగడం గమనించారు. నేటి డిజిటల్ యుగపు జనాభాకు మానసిక ఆరోగ్య సవాళ్లు రోజు రోజుకు పెరగడంతో సత్వరమే ప్రజారోగ్య పరిరక్షణకు పెట్టుబడులు పెంచడం వల్ల కుటుంబ పౌర సమాజ ఆరోగ్యం కుదుట పడుతుందని నివేదిక అంచనా వేస్తున్నది. మానసిక ఆరోగ్యంపై పెట్టుబడి అంటే ప్రజారోగ్యంపై పెట్టుబడి అని భావించాలని ఐరాస నివేదిక సారాంశంగా తెలుపుతున్నది. మానసిక ఆరోగ్యం ప్రతి ఒక్కరి కనీస మౌళిక హక్కు అని తెలుసుకోవాలి.

**మానసిక రుగ్మతలు ముదిరితే ఆత్మహత్యలే:** మానసిక రుగ్మతలకు చికిత్స అందిం చని యెడల అవి ముదిరిపోయి చివరకు ఆత్మహత్యలు కూడా పెరుగుతాయని హెచ్చరిస్తున్నారు. 2021లో ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల్లో 7.27 లక్షలు ఆత్మహత్యలు చేసుకున్నారని, ఈ సమస్య యువతలో మరింత అధికంగా ఉ న్నట్లు గమనించారు. ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు-2030 అంచనాల ప్రకారం 2030 నాటికి కనీసం 33 శాతం వరకు ఆత్మహత్యలు తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ ప్రస్తుతం పరిణామాల అధ్యయనం ప్రకారం 12 శాతం వరకు మాత్రమే కట్టడి చేయగలిగే స్థాయికి చేరవచ్చని నివేదిక
పేర్కొనడం అన్ని దేశాలకు ఒక తీవ్రమైన హెచ్చరికను చేసినట్లు అవుతున్నది. మానసిక రుగ్మతల్లో ఆందోళన, నిరాశ లాంటివని ప్రధానంగా మానవాళినా పట్టి పీడిస్తున్నాయని గమనించారు. మానసిక అనారోగ్యాల వల్ల పరోక్షంగా కుటుంబాలపై ఆర్థిక భారం పడడం, ఆ వ్యక్తులు తమ వృత్తిపరమైన పనులను చేసుకోకపోవడంతో ఆయా కుటుంబాల్లో పేదరికం పెరగడం జరుగుతోంది.

**మానసిక ఆరోగ్య కేంద్రాల పట్ల అపోహలు:** మానసిక రుగ్మతల చికిత్స, నివారణలకు సత్వరమే సుస్థిర పెట్టుబడులు పెట్టడం, అత్యధిక ప్రాధాన్యం ఇవ్వడం, అనేక సంస్థలు కలిసి సమన్వయంతో పని చేయడం, మానసిక రుగ్మతల పట్ల అపోహలు తొలగించడం, వీటికి కారణమైన మూలాలను వెతికి పట్టుకోవడం నిరంతరం జరగాలని నివేదిక సూచిస్తున్నది. గత దశాబ్దకాలంగా ప్రభుత్వాలు కేటాయిస్తున్న మొత్తం ప్రజారోగ్య నిధుల్లో కేవలం 2 శాతం మాత్రమే మానసిక రుగ్మతల కట్టడికి వినియోగిస్తున్నట్లు గమనించారు. అమెరికా ఒక్కొక్కరిపై 65 డాలర్లు మానసిక రుగ్మతల కట్టడికి కేటాయిస్తే, అత్యల్ప ఆదాయ దేశాలు కేవలం సగటుల తలసరి 0.04 డాలర్లు మాత్రమే కేటాయించడం సమస్య గంభీరతను స్పష్టం చేస్తున్నది. మానసిక వైద్యులను సంప్రదించడానికి మఆనసిక రోగులు ముందుకు రాకపోవడం పెద్ద సమస్యగా కనిపిస్తున్నది. అల్పాదాయ దేశాల్లో కేవలం 10 శాతం మానసిక రోగులు చికిత్సలు పొందగలుగుతున్నారని, అభివృద్ధి చెందిన దేశాల్లో 50 శాతం మానసిక రోగులు చికిత్సలకు చొరవ చూపుతున్నట్లు గమనించారు. మానసిక ఆరోగ్య పరిరక్షణకు చిన్న పిల్లలు, పాఠశాలలు, కళాశాలల్లో మానసిక ఆరోగ్య కేంద్రాలను నెలకొల్పవలసిన అవసరాన్ని గుర్తించాలని నివేదిక వివరిస్తున్నది. కొన్ని దేశాల్లో 2020లో 39 శాతం మాత్రమే మానసిక ఆరోగ్య కేంద్రాలు పని చేయగా, నేడు అవి 80 శాతం వరకు పెరగడం కొంత ఊరటను కలిగిస్తున్నది.

నేటి డిజిటల్ స్మార్ట్ సమాజంలో మానసిక ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వాలు పెట్టుబడులను భారీగా పెంచడం, అన్ని స్థాయిల్లో మానసిక ఆరోగ్య కేంద్రాలను నెలకొల్పడం, చట్టబద్ధంగా మానసిక రోగులకు కనీస హక్కులు కల్పించడం, సుస్థిర నిధుల కేటాయింపు, పౌర సమాజ-ఆధార మానసిక ఆరోగ్య కేంద్రాల విస్తరణ, వ్యక్తి-ఆధార మానసిక ఆరోగ్య భద్రతలకు ప్రాధాన్యం ఇవ్వాలని డబ్ల్యూహెచ్ఓ సూచిస్తున్నది. ఈ హెచ్చరికలను పెడచెవిన పెడితే మానసిక ఆరోగ్య రుగ్మతలు విపత్తు వలె మారి పౌర సమాజం, కుటుంబాలు అనారోగ్య అయోమయంలో మునిగి జీవితాలు ఆత్మహత్యల వరకు చేరవచ్చని తెలుసుకుందాం. ఆత్మహత్యలు లేని ప్రపంచాన్ని నిర్మించుకుందాం.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

www.suryaa.com
నేటి దినపత్రిక సూర్య
14.9.2025
ఆదివారం అనుబంధం

'బాఘీ' ఫ్రాంచైజ్లో నాల్గవ చిత్రం 'బాఘీ 4'. యాక్షన్, సైకలాజికల్ థ్రిల్లర్, రొమాంటిక్ డ్రామా ఎలిమెంట్స్తో మోస్ట్ వయొలెంట్ మూవీగా తెరకెక్కిన ఈ మూవీ ఫస్ట్ లుక్ తోనే అందరి దృష్టిని ఆకర్షించింది. పైగా సౌత్ దర్శకుడు ఎ. హర్ష హిందీ డెబ్యూ మూవీ ఇదే కావడం విశేషం. ఇక ఈరోజే హిందీ, తెలుగు భాషల్లో తెరపైకి వచ్చిన 'బాఘీ 4'కు సెన్సార్ బోర్డు నుంచి 23 కట్స్ తో 'ఏ' సర్టిఫికెట్ రావడం కూడా మూవీపై బజ్ పెరగడానికి మరో కారణం. మరి ఈ హై-ఆక్టేన్ యాక్షన్ ఎంటర్టైనర్ ఆడియన్స్ ను ఎంతవరకు మెప్పించిందో రివ్యూలో తెలుసుకుందాం.

**కథ**

మూవీ రాణీ (టైగర్ ష్రాఫ్) అనే నేవీ ఆఫీసర్ ఎంట్రీతో మొదలవుతుంది. అతను ఒక ఘోరమైన రైలు ప్రమాదం నుండి బయట పడతాడు, కానీ అతని ప్రియురాలు అలీషా (హర్నాజ్ సంధు) ఆ ప్రమాదంలో చనిపోతుంది. దీంతో తనవల్లే ఆమె చనిపోయిందన్న అపరాధ భావనతో నిరాశలో మునిగిపోతాడు. అప్పటి నుంచి రాణీకి అదే పనిగా అలీషా హాల్యూసినేషన్స్ కనిపిస్తాయి. ఆమె అతనితో మాట్లాడుతూ అతని మనస్సును మరింత గందరగోళానికి గురి చేస్తుంది. ఈ క్రమంలో అతని సన్నిహిత స్నేహితుడు జీతూ (శ్రేయాస్ తల్పాడే), సైకియాట్రిస్ట్ ప్రతిష్ఠ (సోనమ్ బజ్వా) అలీషా నిజమా లేక రాణీ ఊహానా అని సందేహిస్తారు. ఆ తరువాత ఓ ఊహించని ట్విస్ట్ కథను మలుపు తిప్పుతుంది. పవర్ ఫుల్ విలన్ (సంజయ్ దత్) జరిగిన రైలు ప్రమాదంలో కీలకపాత్రధారి అనే సీక్రెట్ బయట పడుతుంది. ఆ తరువాత హీరో ఏం చేశాడు? విలన్ ఎందుకలా చేశాడు? క్లైమాక్స్ ఏంటి ? అన్నది స్టోరీ.

**విశ్లేషణ**

ఫస్ట్ హాఫ్ స్లోగా సాగుతుంది. రొమాంటిక్, ఎమోషనల్ సన్నివేశాలు అనవసరంగా సాగదీసినట్టు అనిపిస్తాయి. ఇది కథన పేస్ను డౌన్ చేసింది. అలీషా రియాలిటీ ట్విస్ట్, ప్రతిష్ఠ నమ్మకద్రోహం వంటి కొన్ని సీన్స్ ఊహకందడంతో, సస్పెన్స్ థ్రిల్ మిస్ అవుతుంది. కథలో లాజిక్ లోపాలు కావాల్సినన్ని ఉన్నాయి. ముఖ్యంగా రైలు ప్రమాదం కుట్ర, రొమాంటిక్ సన్నివేశాలలో డైలాగ్లు చిరాకు పుట్టిస్తాయి. కొన్ని ప్రశ్నలకు సమాధానం లేకుండానే క్లైమాక్స్ ను హడావిడిగా ముగించారు. 'మర్జానా', 'గెట్ రెడీ టు ఫైట్' పాటలు యాక్షన్ సన్నివేశాలను మరింత ఎలివేట్ చేస్తాయి. రైలు ప్రమాద సన్నివేశం విఎఫ్ ఎక్స్ హైలైట్గా నిలుస్తుంది.ఎడిటింగ్ మరింత క్రిస్ప్ గా ఉ ంటే బాగుండేది. స్లో ఫస్ట్ హాఫ్, ఊహించదగిన ట్విస్టు, బలహీనమైన రైటింగ్ సినిమాను 'బాఘీ 2' స్థాయికి తీసుకెళ్లలేకపోయాయి. టెక్నికల్గా%ెా% సినిమాటోగ్రఫీ, సౌండ్ డిజైన్, విఎఫ్ ఎక్స్ స్ట్రాంగ్ గా ఉన్నాయి. కానీ ఎడిటింగ్, రొమాంటిక్ సన్నివేశాలు నిరాశపరిచాయి.




టైగర్ ష్రాఫ్ స్టంట్లు%ెా% ముఖ్యంగా రైలు ప్రమాదం, క్లైమాక్స్ ఫైట్ ను అద్భుతంగా కొరియోగ్రాఫ్ చేశారు. ఇవి యాక్షన్ అభిమానులను ఫీస్ట్. టైగర్ ష్రాఫ్ రాణీగా ఎమోషనల్, యాక్షన్ సన్నివేశాలలో అద్భుతంగా నటించాడు. సంజయ్ దత్ విలన్గా బలమైన ప్రెజెన్స్ను అందిస్తాడు. మిగతా నటీనటులు పర్లేదు అన్పించారు.

ప్లస్ పాయింట్స్ ః నటీనటులు, యాక్షన్ సీక్వెన్స్ లు, మ్యూజిక్, క్లైమాక్స్ ఫైట్

మైనస్ పాయింట్స్ః స్లో ఫస్ట్ హాఫ్, ఊహించదగిన ట్విస్టు, బలహీనమైన రైటింగ్

**మొత్తానికి**

టైగర్ ష్రాఫ్ కోసం ఓసారి చూడొచ్చు.

---

పాన్ ఇండియా హిట్ 'హనుమాన్' తర్వాత యంగ్ హీరో తేజా సజ్జా నటించిన సినిమా 'మిరాయ్'. రాకింగ్ స్టార్ మంచు మనోజ్ కీలక పాత్ర చేశారు. కథానాయికగా రితికా నాయక్, కీలక పాత్రల్లో శ్రియ, జగపతి బాబు తదితరులు నటించిన చిత్రమిది. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించారు.

**కథ** : ప్రపంచంలో వివిధ ప్రదేశాల్లో తొమ్మిది గ్రంథాలు ఉంటాయి. ప్రతి చోటా ఆ గ్రంథాలకు రక్షణ కవచంలా మహిమాన్విత శక్తులు ఉన్న వ్యక్తులు ఉంటారు. ఆ కవచాలను దాటుకుని ఒక్కో గ్రంథాన్ని హస్తగతం చేసుకుంటూ వస్తాడు మహావీర్ లామా (మంచు మనోజ్). అయితే అమరత్వానికి సంబందించిన తొమ్మిది గ్రంథం సొంతం చేసుకోవడం అంత సులభం కాదని అతనికీ తెలుసు.తొమ్మిదో గ్రంథానికి రక్షణ అంబిక (శ్రియా శరణ్). మహావీర్ లామా నుంచి వచ్చే ముప్పును ముందుగా ఊహిస్తుంది. అతనికి ఎదుర్కోవడానికి జన్మిచ్చిన వెంటనే తన బిడ్డ వేద (తేజా సజ్జా)కు దూరం అవుతుంది. వారణాసి, కలకత్తా, హైదరాబాద్ వివిధ నగరాల్లో వేద పెరుగుతాడు. అతను అంబిక పుత్రుడు అని ఎప్పుడు ఎలా తెలిసింది? లామాను వేద ఎలా ఎదుర్కొన్నాడు? వేద నుంచి యోధ ఎలా అయ్యాడు? ఈ ప్రయాణం ఎన్ని మలుపులు తిరుగుతూ ఎటువంటి మజిలీకి చేరుకుంది? మహావీర్ లామా, యోధ మధ్య యుద్ధంలో ఏం జరిగింది? అనేది సినిమా.

**విశ్లేషణ** : విలన్ ఎంత పవర్ఫుల్ అయితే హీరోయిజం అంత ఎలివేట్ అవుతుంది. ఈ ఫార్ములా బేస్ చేసుకుని మెజారిటీ దర్శక రచయితలు కథలు రాస్తారు. ఆయా సినిమాలు భారీ బ్లాక్ బస్టర్స్ అయ్యాయి కూడా! కమర్షియల్, డివోషనల్, సూపర్ హీరో... జానర్ ఏదైనా విలన్ రోల్ పవర్ఫుల్ అయితే సరిపోదు. పవర్ఫుల్ కావడం వెనుక రీజన్ కూడా అంతే కన్వీన్సింగ్గా ఉండాలి. 'మిరాయ్'లో అదొక్కటీ మిస్ అయ్యింది. దాంతో ఇంటర్వెల్ వరకు ఆసక్తిగా సాగిన సినిమాలో ఒక్కసారిగా స్పీడ్ బ్రేకర్ తగిలినట్టు అయ్యింది.

**సాంకేతిక నిపుణులుః** 'మిరాయ్' కథ ఏమిటనేది ట్రైలర్ చూస్తే అర్థం అవుతుంది. తేజా సజ్జాలో స్టైల్, యూత్ వైబ్ ఎలివేట్ చేయడం కోసం అన్నట్టు దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని ఫైట్స్, కామెడీ సీన్స్ రాశారు. అవి అంత కిక్ ఇవ్వలేదు. అయితే మంచు మనోజ్ పాత్ర పరిచయంతో ఆసక్తి మొదలైంది. ప్రతి పదిహేను నిమిషాలకు ఒకసారి మాంచి యాక్షన్ బ్లాక్ లేదా ట్విస్ట్ ఇస్తూ మరింత క్యూరియాసిటీ క్రియేట్ చేశారు. ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్తో కొంత స్లో అయినా... 'మిరాయ్' శక్తితో తేజా సజ్జా ఫైట్ చేయడం నుంచి మళ్ళీ గాడిలో పడింది. ఆ ట్రాన్స్ఫర్మేషన్ సీన్ భలే వర్కవుట్ అయ్యింది. సంపత్తి పక్షి దగ్గర గానీ, ఈ ప్రయాణంలో గానీ యోధాగా మారిన వేద పడిన మానసిక సంఘ-ర్షణను తెరపై సరిగా ఆవిష్కృతం కాలేదు. కథకుడిగా, ఛాయాగ్రాహకుడిగా, దర్శకుడిగా 'మిరాయ్'కు కార్తీక్ ఘట్టమనేని మూడు బాధ్యతలు నిర్వహించారు. ముగ్గురిలో ముందుగా మాట్లాడుకోవాల్సింది కథకుడి గురించి. కళింగ యుద్ధం, అశోక చక్రవర్తి, తొమ్మిది గ్రంథాలు, రక్షకులు... ఆ పాయింట్ దగ్గర మొదటి మార్క్ కొట్టేశారు కార్తీక్ ఘట్టమనేని. అయితే విలన్ ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్ బలంగా రాసుకోలేదు. కార్తీక్ ఘట్టమనేనిలోని కథకుడికి ఛాయాగ్రాహకుడి నుంచి ప్రతి అడుగులో మద్దతు లభించింది. కథానుగుణంగా వివిధ లొకేషన్లలో షూటింగ్ చేయవలసి వచ్చింది. పైగా, వీఎఫ్ఎక్స్ వర్క్ ఎక్కువ. విజువల్ సెన్స్ %ఢ% టెక్నికల్ నాలెడ్జ్ లేకపోతే తప్ప రిచ్ విజువల్స్ ఇవ్వడం సాధ్యపడదు. కెమెరా వర్క్ విషయంలో కార్తీక్ ఘట్టమనేని వందకు రెండొందల మార్కులు స్కోర్ చేశారు. కథతో పాటుగా కామెడీని సాఫీగా ముందుకు తీసుకు వెళ్ళలేదు. దర్శకుడిగా సెకండాఫ్ రేసీగా తీయలేదు.




**నటీనటులుః** 'హనుమాన్' తర్వాత 'మిరాయ్'తో మరోసారి తేజా సజ్జా - సంగీత దర్శకుడు హరి గౌర కాంబినేషన్ రిపీట్ అయ్యింది. 'వైబ్ ఉంది...' పాట సినిమాలో లేదు. పాటల కంటే నేపథ్య సంగీతంతో సినిమాను నెక్స్ట్ లెవల్కు తీసుకు వెళ్ళారు హరి గౌర. మరీ ముఖ్యంగా డివోషనల్ సీన్లకు ఆయన ఇచ్చిన ఆర్ఆర్ బావుంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పెట్టిన ఖర్చు, వీఎఫ్ఎక్స్ విషయంలో తీసుకున్న శ్రద్ధ / జాగ్రత్త తెరపై ప్రతి సన్నివేశంలో కనిపించింది. సంపత్తి పక్షి ఎపిసోడ్ బాగా వచ్చింది. మంచు మనోజ్ కత్తి, సౌండ్ ఫైట్ దగ్గర వీఎఫ్ఎక్స్ వర్క్ బావుంది. శ్రీకర ప్రసాద్ ఎడిటింగ్లో లోపాలు లేవు. కానీ, నిడివి తగ్గిస్తే బావుండేది. లెంగ్త్ ఎక్కువైన ఫీలింగ్ కలుగుతుంది. ఈతరం కుర్రాడిగా, యోధుడిగా రెండు వేరియేషన్స్ ఉన్న పాత్ర చేశారు తేజా సజ్జా. సూపర్ యోధ అని ఒక్కసారిగా లార్జర్ దేన్ లైఫ్ యాక్షన్ సీక్వెన్సులు చేయలేదు. ఓ సాధారణ కుర్రాడి నుంచి యోధుడిగా మారే ప్రయాణాన్ని నటనలో చక్కగా ఆవిష్కరించారు. తల్లి గురించి, తన లక్ష్యం గురించి తెలుసుకునే సన్నివేశాల్లో చక్కటి నటన కనబరిచారు. మంచు మనోజ్ స్క్రీన్ టైమ్ తక్కువ. కానీ తెరపై కనిపించిన ప్రతిసారీ స్వాగ్, స్టైల్ చూపించారు. నటనలో పాత్రకు అవసరమైన యాటిట్యూడ్ చూపించారు. మనోజ్ లుక్ బావుంది. స్టైలింగ్ కూడా!

హీరోకి తల్లిగా, కథలో కీలకమైన డివైన్ %ఢ% ఇంటెన్స్ రోల్ చేశారు శ్రియా శరణ్. ఆ పాత్ర తాలూకు గాఢత తెలిసేలా నటించారు. రితికా నాయక్ నటన ఓకే. కానీ డైలాగులతో లిప్ సింక్ మ్యాచ్ కాలేదు. అందువల్ల, మంచిగా అనిపించలేదు. గెటప్స్ ద్వారా జగపతి బాబు, జయరామ్ పని సగం పూ-ర్తయింది. వాళ్ళ నటన ఓకే. హీరో స్నేహితుడిగా 'గెటప్' శ్రీను కొంత నవ్వించారు. పోలీస్ పాత్రల్లో దర్శకులు కిషోర్ తిరుమల, వెంకటేష్ మహా నటించారు. నవ్వించడం కోసం వాళ్ళిద్దరి పాత్రలు రాశారు. ఆ నవ్వులు కొన్నిచోట్ల పేలాయి. కొన్నిచోట్ల సాగదీసినట్టు ఉన్నాయి. ఒక యాక్షన్ సీనులో తంజా కెల్లెర్ బాగా చేశారు.

**చివరిగా :** 'మిరాయ్'... థియేటర్లలో మంచి విజువల్ ఎక్స్పీరియన్స్ ఇస్తుంది. ప్రేక్షకులకు ఓ భారీ సినిమా చూసిన అనుభూతి కలుగుతుంది. నటనలో తేజా సజ్జా - మంచు మనోజ్ బెస్ట్ ఇచ్చారు. ఇప్పటి వరకు తెరపై చూడని కథ, సన్నివేశాలకు తగ్గట్టు సాగే నేపథ్య సంగీతం, అన్నిటికీ మించి బెస్ట్ విజువల్ ఎఫెక్ట్స్ ఉన్న చిత్రమిది. అయితే లెంగ్త్ ఎక్కువ కావడం, కామెడీ క్లిక్ కాకపోవడం, విలన్ ఫ్లాష్ బ్యాక్లో స్పార్క్ మిస్ అవ్వడం వంటివి పంటికింద రాయిలా తగిలేవి. ఇటువంటి లార్జర్ దేన్ లైఫ్ - గ్రాండ్ స్కేల్ ఉన్న సినిమాలను థియేటర్లలో చూస్తే బావుంటుంది. ఆ వైబ్ వేరుగా ఉంటుంది. హ్యాపీగా ఫ్యామిలీతో కలిసి చూడవచ్చు.

---

'ది కాంజ్యూరింగ్: లాస్ట్ రైట్స్' కాంజ్యూరింగ్ ఫ్రాంచైజ్లో నాల్గవ చిత్రం. మొత్తం కాంజ్యూరింగ్ యూనివర్స్లో 11వ చిత్రం. ఈ సినిమాలో పాపులర్ పారానార్మల్ ఇన్వెస్టిగేటర్స్ ఎడ్, లొరైన్ వారెన్ల చివరి కేసును ఆవిష్కరించారు మేకర్స్. హర్రర్ సినిమాలలోనే భయంకరమైన సినిమాగా పేరు తెచ్చుకున్న ఈ మూవీ 'కాంజ్యూరింగ్' ఫ్రాంచైజీలో చివరిది. సెప్టెంబర్ 5న ఈ హర్రర్ మూవీ ఇంగ్లీష్, హిందీ, తమిళం, తెలుగు భాషల్లో ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ అయ్యింది. మరి ఈ చివరి పార్ట్ హర్రర్ మూవీ లవర్స్ ను ఎంతవరకు ఆకట్టుకుందో రివ్యూలో తెలుసుకుందాం పదండి.

**కథః** 'ది కాంజ్యూరింగ్: లాస్ట్ రైట్స్' మూవీ 1956లో ప్రారంభమవుతుంది. లొరైన్ వారెన్ (వెరా ఫార్మిగా) ఒక పురాతన అద్దాన్ని పరిశీలిస్తుండగా, ఆమె గర్భంలోని బిడ్డ జూడీకి సంబంధించిన భయంకరమైన సైకిక్ విజన్ను చూస్తుంది. 30 సంవత్సరాల తర్వాత అంటే 1986లో, పెన్సిల్వేనియాలోని స్మర్ల్ కుటుంబం కొత్త ఇంట్లోకి వెళ్తుంది. హీథర్ స్మర్ల్ బర్త్ డే కోసం తెచ్చిన ఒక అద్దం దెయ్యాలు కేంద్రంగా మారుతుంది. దీంతో ఫ్యామిలీలో భయంకరమైన సమస్యలు మొదలవుతాయి. ఎడ్ (పాట్రిక్ విల్సన్), లొరైన్ తమ కుమార్తె జూడీ (మియా టామ్లిన్సన్) సహాయంతో%ెా% స్మర్ల్ కుటుంబాన్ని రక్షించడానికి ప్రయత్నాలు మొదలు పెడతారు. అయితే అద్దం వెనుక రెండు హత్యల రహస్యం ఉందనే విషయం బయట పడుతుంది. ఇంతకీ ఆ సీక్రెట్ ఏంటి? ఆ ఇద్దరూ ఎలా చనిపోయారు ? లొరైన్, ఎడ్ ఈ కథకు ఎలా ముగింపు పలికారు? అన్నది తెరపై చూడాల్సిందే.

**విశ్లేషణ ః** అత్యంత భయంకరమైన సినిమాలలో 'కాంజ్యూరింగ్' ఫ్రాంచైజీకి ప్రత్యేకంగా అభిమానులు ఉన్నారు. చివరి పార్ట్ కావడంతో 'ది కాంజ్యూరింగ్: లాస్ట్ రైట్స్'పై భారీ అంచనాలు ఉన్నాయి. విషయానికొస్తే%ెా% సినిమా ఓపెనింగ్ పవర్ ఫుల్ గా మొదలవుతుంది. లొరైన్ 1956 విజన్, స్మర్ల్ కుటుంబ ఇంట్లో జరిగే హారర్ సన్నివేశాలు (జానెట్ స్మర్ల్ను దెయ్యం దాడి, బేస్మెంట్లో నీడ సన్నివేశం) థియేటర్లలో ఆడియన్స్ ను భయపెట్టడంలో సక్సెస్ అవుతాయి. అలాగే ఈ ఫ్రాంచైజ్ లో ఐకానిక్ అన్నాబెల్ డాల్తో ఒక సన్నివేశం ఉంటుంది. అది సినిమాలో బెస్ట్ హారర్ మూమెంట్గా నిలుస్తుంది.




అయితే ఫస్ట్ హాఫ్ స్లోగా సాగుతుంది. వారెన్ దంపతులు కేసులో చేరడానికి ఎక్కువ సమయం తీసుకోవడంతో కథ డ్రాగ్ అయిన ఫీలింగ్ వస్తుంది. అలాగే హారర్ సన్నివేశాలు (అద్దాలలో వికృత ముఖాలు, నీడలు) మునుపటి కాంజ్యూరింగ్ చిత్రాల నుండి రిపీట్ అయినట్లు అన్పించడంతో కొత్తదనం లోపించిన ఫీల్ కలుగుతుంది. క్లైమాక్స్ హడావిడిగా అనిపిస్తుంది. దెయ్యం గురించి చాలా ప్రశ్నలు సమాధానం లేకుండా మిగిలిపోతాయి. అంతేకాదు స్మర్ల్ కుటుంబం కథలో మొదట ఆసక్తికరంగా కనిపించినప్పటికీ, సెకండ్ హాఫ్లో వారి ప్రాముఖ్యత తగ్గుతుంది. దీంతో కథ అసంపూర్ణంగా అన్పిస్తుంది. కానీ చివరి 20 నిమిషాలు కొంతమందికి నచ్చే అవకాశం ఉంది. మొత్తంగా చూసుకుంటే లొరైన్ దంపతులకు ఇదొక ఎమోషనల్ ముగింపు అని చెప్పొచ్చు. వెరా ఫార్మిగా, పాట్రిక్ విల్సన్ తమ పాత్రలైన లొరైన్ %-% ఎడ్ వారెన్లలో మరోసారి అద్భుతంగా నటించారు. వారి ఎమోషనల్ కెమిస్ట్రీ సినిమాకు సోల్ లాంటిది. జూడీ పాత్రలో మియా టామ్లిన్సన్ కూడా ఆకట్టుకుంది. ప్రొడక్షన్ డిజైన్, విజువల్ ఎఫెక్ట్స్, సౌండ్ డిజైన్, సినిమాటోగ్రఫీ వంటి టెక్నికల్ అంశాల పరంగా మూవీ పర్లేదు.

ప్లస్ పాయింట్స్ః నటన, అన్నాబెల్ సన్నివేశం

మైనస్ పాయింట్స్ ః ఊహించదగిన హారర్ సీన్స్, ఫస్టాఫ్

**మొత్తంగా** : కాంజ్యూరింగ్ ఫ్రాంచైజ్ అభిమానులకు ఇదొక ఎమోషనల్, హారర్ థ్రిల్ ఎండింగ్. కానీ %ఘ్ట్రవ జశీఅయిబతీఱఅస్త్ర, ంష్ట్రవ జశీఅయిబతీఱఅస్త్ర% 2 స్థాయి హర్రర్ సీన్స్ ను ఆశిస్తే నిరాశ తప్పదు.

ఆదివారం అనుబంధం

సూర్య
www.suryaa.com

14.9.2025



# 14. 9.2025 నుంచి 20.9.2025 వరకు

# ద్వాదశరాశి ఫలములు (వార ఫలాలు)



## మేషరాశి

అశ్విని 1,2,3,4 పాదములు - భరణి 1,2,3,4 పాదములు
కృతిక 1వ పాదము

వారం ప్రారంభంలో పౌరుషంగా మీరు మాట్లాడే మాటల వల్ల తోబుట్టువులతోనూ, క్రింద పనిచేసే సిబ్బందితోనూ, ఆత్మీయులతోనూ ఇబ్బందులు కనబడుతున్నాయి. ఆచితూచి వ్యవహరిస్తూ ముందుకు వెళ్లాలి. మాటల వల్ల, పూర్వపు ప్రమాణాల వల్ల ఆర్థిక, కుటుంబ వ్యవహారాలలో అభిప్రాయ భేదములు వచ్చే అవకాశములున్న రీత్యా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా మీ భాగస్వామి కుటుంబ సభ్యులతో చర్చలలో పాల్గొనేటప్పుడు, ముఖ్యుల నుంచి దూర ప్రదేశాల నుంచి వర్తమానాలు అందడం వలన గాని కొంత ఘర్షణాత్మకమైన మానసిక పరిస్థితి ఎదురవుతున్నప్పటికీ దానిని నియంత్రించుకో కలిగిన శక్తి మీరు అభివృద్ధి చేసుకోగలరు. అనవసర వ్యక్తుల జోక్యం భాగస్వామ్య వ్యవహారాలలో చికాకును రెట్టింపు చేస్తుంది. స్థిరాస్తుల విషయంలో వాహన సదుపాయాలలో, వ్యక్తుల సహకారం అనుకూలంగా ఉంటుంది.



## వృషభరాశి

కృతిక 2,3,4 పాదములు - రోహిణి 1,2,3,4 పాదములు
మృగశిర 1,2 పాదములు

ప్రారంభంలో ముఖ్యంగా ఈ రాశి వారు అనవసర చికాకులకి దూరంగా ఉండాలి. వ్యక్తిగత ఇమేజ్ ని కాపాడుకోవాలి. రోగ నిరోధక శక్తిని పెంచుకోవాలి, ఇబ్బంది పెట్టే శత్రువుల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకుంటూ నైపుణ్యాలు పెంచుకుంటూ న్యాయపరమైన విషయాల మీద దృష్టి సారిస్తూ ముందుకు వెళ్లాలి. ఆరోగ్య మానసిక విషయాలలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి, ప్రశాంతత చాలా తక్కువగా ఉంటుంది. సాంఘిక సంబంధాల విషయంలో ఉన్నత స్థాయి వ్యక్తులతోనూ, ఆధ్యాత్మిక స్త్రీలతోనూ వ్యవహరించేటప్పుడు, సంబంధం లేని కొత్త వ్యక్తుల జోక్యంతోను మనసు స్థిమితం తగ్గుతుంది. ప్రియ-ంమైన వ్యక్తులతో వివాదాలకు దూరంగా ఉండాలి. జీవిత భాగస్వామితో వ్యాపార భాగస్వాములతోనూ అపార్థములకు దూరం మంచిది. వారం మధ్యలో అన్నదమ్ములతో, కొలీగ్స్ తో వృత్తి చ ఉన్నత స్థాయి వ్యక్తులతో అపార్థాలు,



## మిధునరాశి

మృగశిర 3,4 పాదములు - ఆరుద్ర 1,2,3,4 పాదములు
పునర్వసు 1,2,3 పాదములు

ప్రారంభంలోమానసిక ప్రశాంతత తక్కువగా ఉండడంతో పాటు, ఏదో తెలియని ఒంటరితనం ఆలోచనలు అధికం. దీర్ఘకాలిక అనారోగ్యాల విషయంలో నిర్లక్ష్యము తగదు. అనవసర ఖర్చులు, ప్రయాణాలు, అధి కంగా ఉంటాయి. విద్యార్థులకు విద్యాపరమైన విషయాలలో శ్రద్ధ తక్కువగా ఉంటుంది. జ్ఞాపక శక్తిని పెంపొందించుకొనుటకు హయగ్రీవాయ నమః శ్లోకము జపించటం మేలు. భాగస్వామి ఆరోగ్యం కొరకు ఖర్చులు. వ్యాపార రంగంలో ఉండే వారితో ఆర్థిక సంబంధమైన అంశాలలో మాట పట్టింపులకు జగడములకు దూరము మేలు. తండ్రి యొక్క ఆరోగ్యం మీద శ్రద్ధ తీసుకుంటారు. ఉన్నత విద్య సంబంధిత దూర ప్రయాణాలు వాయిదా పడే అవకాశం ఉంది. పౌరుషంగా మాట్లాడటం వల్ల కుటుంబ సభ్యులతో దూరం పెరుగుతుంది. పన్ను కన్ను మొదలు వాటికి సంబంధించిన ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం.



## కర్కాటక రాశి

పునర్వసు 4వ పాదము - పుష్యమి 1,2,3,4 పాదములు
ఆశ్లేష 1,2,3,4 పాదములు

వారం ప్రారంభంలో వృత్తిపరమైన విషయాలలో, లాభాలలో నూతన ప్రయత్నాలు, అవకాశాలు కొత్త ఆశల్ని చిగురింపచేస్తాయి. దూర ప్రయాణాలకి అవకాశములు. నెట్వర్క్ పెంపొందించుకుంటారు. మిత్రుల కొరకు, దూరపు ప్రదేశాల్లో ఉండే ఆప్తుల కొరకు అధిక ఖర్చులు. మార్కెటింగ్ రంగంలో ఉండేవారు కొత్త అవకాశాల్ని చేజిక్కించుకుంటారు. వస్తు వాహన సేకరణ కొరకు ప్రణాళికలు. తల్లి ఆరోగ్యం మీద శ్రద్ధ. వారం మధ్యలో వృత్తిపరమైన విషయాలలో గాసిప్స్‌కి వ్యక్తులతో విభేదాలకు దూరంగా ఉండాలి. అనవసర ఖర్చుల్ని నిరోధించాలి. శత్రు రోగ రుణాలు విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. రోగనిరోధక శక్తి పెరుగుతుంది, స్థిరాస్తుల కొరకు ప్రయత్నాలు చేస్తారు. భాగస్వామి తరుపు బంధువుల ఆరోగ్య విషయంలో శ్రద్ధ తీసుకుంటారు. వారాంతంలో విందు వినోదాల్లో పాల్గొంటారు,



## సింహరాశి

మఖ 1,2,3,4 పాదములు - పుబ్బ 1,2,3,4 పాదములు
ఉత్తర 1వ పాదము


వారం ప్రారంభంలో శక్తికి మించిన పనులు. అయినప్పటికీ పడుతున్న శ్రమకి తగిన విధంగా ఫలితం లాభదాయకంగా ఉండే అవకాశం ఉంది. వృత్తిపరమైన విషయాలలో అధిక శ్రద్ధ బాధ్యతలు ఒత్తిడి అధికంగా ఉంటాయి. వృత్తిపరంగా కొత్త ప్రదేశాలలో నూతన అవకాశాల కొరకు దూర ప్రదేశాలలో ఉండే మిత్రుల సహకారంతో ప్రయత్నాలు చేస్తారు. ఆర్థిక విషయాలు అనుకూలంగా ఉంటాయి. ప్రియమైన వ్యక్తుల విషయంలో, సంతానం అభివృద్ధి, పెట్టుబడుల సంబంధించిన విషయాలలో అనుకూలమైన కొత్త ఆలోచనలు చేస్తారు. వ్యక్తులతో విభేదాలు రాకుండా ఉద్యోగాలను సమన్వయ పరచుకుంటూ ముందుకు వెళ్లాలి. వారాంతములో స్నేహితులతో కలిసి దగ్గర ప్రయాణానికి, వారి ఆరోగ్యము అభివృద్ధి అవసరముల నిమిత్తము కొరకు ధనాన్ని ఖర్చు చేస్తారు. కమ్యూనికేషన్ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.



## కన్యారాశి

ఉత్తర 2,3,4 పాదములు - హస్త 1,2,3,4 పాదములు
చిత్త 1,2 పాదములు

ప్రారంభంలో క్షేత్ర సందర్శన చేస్తారు. తండ్రి యొక్క ఆరోగ్యం మీద ఎక్కువ శ్రద్ధ తీసుకుంటారు. వారి కొరకు ఖర్చులు చేస్తారు. ఆధ్యాత్మిక ఆలోచనలు, ఉపాసన బలాన్ని పెంచుకుంటారు. సంతృప్తి తక్కువగా ఉంటుంది. ఉన్నత విద్య కొరకు ప్రయత్నాలు చేసే వారికి దూర ప్రదేశాల్లో విద్యా అవకాశాలు. వృత్తి వ్యాపారాలు చేసే ప్రదేశాల్లో ఆటంకాలు ఆలస్యాలు పని ఒత్తిడి అధికంగా ఉండటం వల్ల కొంత చికాకులు కలుగుతాయి. వారము చివరిలో పూర్వపు అప్పులు తీరుస్తారు. శత్రువుల మీద విజయాన్ని సాధిస్తారు, విద్యార్థులకు పోటీలలో గట్టి శ్రమ తో ఫలితాలు సాధిస్తారు. భూమి కొనుగోలు పెట్టుబడుల మీద, లేదా సంబంధించిన ఆదాయం రాకడ మీద దృష్టి నిలుపుతారు. గృహ వాతావరణం కొంత అశాంతి అసంతృప్తి ఎమోషన్స్ తో కూడి ఉంటుంది. ఆర్థిక విషయాలలో కొంత అసంతృప్తి ఉంటుంది



## తులారాశి

చిత్త 3,4 పాదములు - స్వాతి 1,2,3,4 పాదములు
విశాఖ 1,2,3 పాదములు


వారం ప్రారంభంలో మానసిక ధైర్యాన్ని పెంపొందించుకోవాలి యోగ మెడిటేషన్ వంటివి చాలా వరకు ఉపయోగకరంగా ఉంటాయి, ముఖ్యంగా నిద్రలేమి, అనుకోని చికాకులు, ఆర్థిక విషయాలు స్థిరాస్తుల సంబంధ విషయాలలో నిర్ణయ సామర్థ్యం, మానసిక విశ్రాంతి లేని తనం వల్ల కూడా కొంత ఆలోచనలు పదేపదే రావడం వల్ల కూడా ఇబ్బందులు అధికంగా ఉంటాయి. మానసిక ప్రశాంతత తక్కువగా ఉంటుంది తెలియని ఆందోళన అధికంగా ఉంటుంది ఆధ్యాత్మిక చింతనని పెంపొందించుకోవడానికి చేసే కార్యక్రమాల్లో కూడా ఆలస్యాలు. ప్రయాణాలు, ఉన్నత విద్యాసంబంధ అంశాలు, ఆర్థిక భూసంబంధ అంశాలు, పూర్వపు పెట్టుబడుల మీద వచ్చే ఆదాయపు ఆలోచనలలో అంతరాయాలు. కుటుంబంలోని వ్యక్తులతో మాట పట్టింపులు ఘర్షణ కోపానికి దూరంగా ఉండాలి,



## వృశ్చిక రాశి

విశాఖ 4వ పాదము - అనురాధ 1,2,3,4 పాదములు
జ్యేష్ఠ 1,2,3,4 పాదములు


వారం ప్రారంభంలో జీవిత భాగస్వామి యొక్క ఆరోగ్య మీద శ్రద్ధ వారి సంబంధించిన ఖర్చులు అధికంగా ఉంటాయినూతన స్నేహ సంబంధాలు పెంపొందించుకోవడానికి ఎక్కువ కృషి చేస్తారు. విదేశాల్లో ఉండే స్వదేశీ వ్యక్తులతో చర్చలు అనంతరం కొత్త నిర్ణయాలు తీసుకుంటారు. అనవసరమైన ఖర్చులను నియంత్రించుకోవాలి. వ్యాపార వ్యవహారాలలో భాగస్వామితోనూ, వారసత్వపు అంశాలు కుటుంబ సభ్యులతోనూ ఘర్షణాత్మక వైఖరికి దూరంగా ఉండడం మంచిది. రహస్య శత్రువులని ఎదిరించడానికి, వృత్తిలో నైపుణ్యాలు పెంచుకోవడానికి, న్యాయపరమైన అంశాల మీద శ్రద్ధతో కొంత వరకు ఖర్చులు చేస్తారు. కుటుంబ వ్యక్తులతో మాట పట్టింపులకు, ఆర్థిక విషయాలలో ప్రమాణాలకు, అది నిలబెట్టుకోవడానికి మీరు చేసే ప్రయత్నాలలో ఆలస్య లకు తగినంత దూరంగా ఉండడం వల్ల మానసిక ప్రశాంతత



## ధనస్సు రాశి

మూలా 1,2,3,4 పాదములు -
పూర్వాషాఢ 1,2,3,4 పాదములు - ఉత్తరాషాఢ 1వ పాదము


వారం ప్రారంభంలో నూతన శక్తి పెరుగుతుంది, కొత్త ఆలోచనలు చేస్తారు. రోగనిరోధక శక్తిని పెంపొందించుకోవాలి శత్రువుల, రుణాలు మీద విజయాన్ని సాధిస్తారు. వ్యక్తిగత అభివృద్ధి కొరకు కృషి చేస్తారు న్యాయపరమైన విషయాల్లో అనుకూలంగా ఉంటుంది.నిత్య జీవితంలో మార్పు కొరకు కృషి చేస్తారు. ముఖ్యంగా యోగ మెడిటేషన్ వాకింగ్ మొదలైన వాటి మీద శ్రద్ధ చూపిస్తారు. జాయింట్ వ్యవహారాల మీద దృష్టిని సారిస్తారు. వృత్తిపరంగా అభివృద్ధి కొరకు నూతన ఆలోచనలు చేస్తారు. క్రీడా రంగంలో ఉన్నవారికి ఉన్నతమైన సమయంగా చెప్పొచ్చు. పోటీల మీద ఆసక్తి పెరుగుతుంది. విద్యార్థులు శ్రమతో మంచి విజయాన్ని సాధిస్తారు. వారము మధ్యలో ఆరోగ్య విషయం మీద శ్రద్ధ తీసుకోవాలి. అనుకోని ధనం అందినా కూడా దానిని ప్రణాళికా పరంగా ఖర్చు చేయక పోయి నట్లయితే అనవసర ఖర్చులు అధికమవుతాయి



## మకరరాశి

ఉత్తరాషాఢ 2,3,4 పాదములు - శ్రవణం 1,2,3,4 పాదములు
ధనిష్ఠ 1,2 పాదములు


వారం ప్రారంభంలోముఖ్యంగా వృత్తికి సంబంధించిన విషయాలలో వృత్తి వ్యాపార అభివృద్ధి కొరకు మీరు తీసుకునే నిర్ణయాలలో సంతాన సంబంధ అంశాలలో, పెట్టుబడుల కొరకు చేసే ప్రయత్నాలలో శాంతి తక్కువగా ఉంటుంది. మానసిక అశాంతి ఆందోళన అధికం గా ఉంటాయి. ముఖ్యంగా ఉన్నత విద్య చదువుతున్న విద్యార్థులు విద్యాపరమైన విషయాలలో డిస్ట్రాక్షన్స్ లోను కాకుండా జాగ్రత్తగా వ్యవహరించి విజయాలు సాధించాలి. అనవసరమైన డిప్రెసివ్ థింకింగ్ నుంచి బయటికి రావాలి. అనవసర ఆలోచనలు అపోహలు చికాకు కలిగిస్తాయి. పెద్దలు గురువులు మొదలైన వారి డైరెక్షన్లో క్రమశిక్షణతో ముందుకు వెళ్లి అనుకున్న పనులు సాధించాలి. బెట్టింగులు మొదలైన వాటికి దూరంగా ఉండాలి. ఇతరులకు రు-ణములు ఇచ్చే విషయంలో, భాగస్వామి ఆరోగ్య, వ్యాపార అంశాలలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.



## కుంభ రాశి

ధనిష్ఠ 3,4 పాదములు - శతభిషం 1,2,3,4 పాదములు
పూర్వాభాద్ర 1,2,3 పాదములు

వారం ప్రారంభంలో వృత్తిపరమైన విషయాలలో ఒత్తిడి అధికంగా ఉంటుంది. వృత్తి విషయాలలో సమయాలలో మార్పులు ఆరోగ్యపరమైన అంశాలలో చికాకుని రెట్టింపు చేస్తాయి.గృహ వాతావరణం కొంత అసౌకర్యంగా, స్థిమితం తక్కువగా ఉంటుంది. అధికారులతో అభిప్రాయ బే దములకు దూరంగా ఉండాలి. చరస్థిరాస్తులు, పెట్టుబడుల విషయంలో, నిర్ణయ సామర్థ్యం తగ్గుతుంది. తల్లి ఆరోగ్యం, డ్రైవింగ్, గృహ వాహన సంబంధ రిపేరులు, విద్యార్థులకు విద్యాసంబంధ అంశాల మీద ఆసక్తులు, నూతన విద్యా విషయం సేకరణ, కొత్త ప్రదేశాలలో ఆహార స్వీకరణ మొదలైన విషయాలు అస్థిరత పెంచుతాయి. వారాంతములో జ్ఞాపక శక్తి విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకుంటూ జూదములు అనవసరమైన పెట్టుబడులు జోలికి వెళ్లకుండా, శత్రువుల మీద విజయాన్ని సాధిస్తూ, వృత్తిలో గౌరవాన్ని పెంపొందింప చేసుకుంటూ అభివృద్ధి



## మీన రాశి


పూర్వాభాద్ర 4వ పాదము -
ఉత్తరాభాద్ర 1,2,3,4 పాదములు - రేవతి 1,2,3,4 పాదములు

వారం ప్రారంభంలో తోబుట్టువులతో మిత్రులతో మంతనాలు జరిపేటప్పుడు, అభిప్రాయాలు స్థిరపరచుకొనేటప్పుడు, దగ్గర ప్రయాణాల్లో తగిన విధంగా జాగ్రత్తలు తీసుకునుట అతి ముఖ్యం.ధైర్య సాహసాలు పెరుగుతాయి, ప్రయాణాల కొరకు ఆలోచనలు చేస్తారు, అయినప్పటికీ కూడా కమ్యూనికేషన్ విషయంలో, నిర్ణయాలు తీసుకుని అభిప్రాయంలో, మీడియేటర్ షిప్ కి దూరంగా ఉండాలి. రైటింగ్ స్కిల్స్ ని పెంచుకోవాలి. స్థిరాస్తుల విషయాల్లో కుటుంబ సభ్యులతో వ్యత్యాసం రాకుండా వారి అభిప్రాయాలకు కూడా తగిన విధంగా గౌరవాన్ని ఇచ్చి గౌరవాన్ని పెంపొందించుకోవాలి. వృత్తి చేసే ప్రదేశాలలో మీరు పడే కష్టానికి తగిన గుర్తింపు గౌరవంతో పెద్దల యొక్క ఆశీస్సులు సహకారాన్ని పొందగలుగుతారు. న్యాయ సంబంధమైన విషయాలు అనుకూలంగా ఉంటాయి. సంతానం అభివృద్ధి ,

నిర్వాహణ : స్వర్ణ కంకణ సన్మానిత, జ్యోతిష చూడామణి, జ్యోతిర్వాస్తు ప్రజ్ఞా విశారద

డా. ఈడ్పుగంటి పద్మజారాణి

9849252852 - 7506976164 - padma.suryapaper@gmail.com



సూర్య
www.suryaa.com
14.9.2025



# మీనాక్షి చౌదరి

